# శాసనమండలి ఎన్నికలకు పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

- విలేకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం 24, జనవరి 2024




# అంతా మేం చూసుకుంటాం...!?

- కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు..
- కలెక్టర్ ఆదేశించినా ఆగని అక్రమ నిర్మాణాలు
- అధికారులను మేనేజ్ చేస్తామంటూ
- చోటామోటా లీడర్లు బేరసారాలు
- ఇదేందని అడిగిన వారికి బెదిరింపులు..
- అడ్డకత్తెరలో పోక చెక్కలా పంచాయతీ సిబ్బంది పరిస్థితి
- కలెక్టర్ మేడం జర చూడండి ...!!



**చుంచుపల్లి,సూర్య,(మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల వివాదస్పద భూముల్లో జరుగుతున్న నిర్మాణాలు ఆపాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. చుంచుపల్లి మండల తహసీల్దార్, ఎంపీఓ, పంచాయతీ సెక్రటరీ తమ సిబ్బందితో కలసి 137/1, 137/3 నుండి 137/9 18 ఎకరాల్లో ఇళ్ల నిర్మాణాలు జరుపుతున్న వారికి సోమవారం నోటీసులు ఇచ్చిన సంగతి విధితమే.





2 లో..

# ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

నగర పాలక సంస్థ సమీక్ష సమావేశం లో మంత్రి తుమ్మల.



4 లో..

# పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



4 లో..

# రండి... దీవించండి...!

- మంత్రి పొంగులేటి సోదరుని తనయుడి వివాహానికి రేవంత్ రెడ్డి దంపతులకు ఆహ్వానం
- కుటుంబ సమేతంగా ఇంటికి వెళ్లి శుభలేఖ అందజేత



2 లో..

# మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసానికి లేఖ

- 22 మంది కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్‌కు అందించిన లేఖ - భవిష్యత్ చైర్‌పర్సన్ ఎవరూ....!?



2 లో..

**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)** - భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రేడ్-1 మున్సిపాలిటీగా ఉన్న కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ అవినీతి అక్రమాలకు పాల్పడుదంటూ ఆరోపిస్తూ అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రత్యేక కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలకు లేఖను అందించారు.

# అంతా మేం చూసుకుంటాం..!?

అయితే కలెక్టర్ మాటల్ని సైతం పెడచెవిన పెట్టి అక్రమ నిర్మాణాలకు కొందరు చోటా మోటా నాయకులు అండగా నిలిచి పనులు చేపిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మేం అడిగినంత ఇస్తే అధికారులు రాకుండా చూసుకుంటామని అక్రమ నిర్మాణాల దగ్గర కూర్చొని మరి పనులు చేయించడం, నోటీసులు ఇవ్వాడానికి వెళ్లినపంచాయతీ సిబ్బందిపై దౌర్జన్యాలకు దిగుతూ.. వారిని బెదిరింపులకు సైతం పాల్పడటం విడ్డూరంగా ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

**– ఆగని నిర్మాణాలు**

నిర్మాణాలు ఆపాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ఆదేశాలు జారీచేసినా, నిర్మాణాలు ఆపాలంటూ అధికారులు పెట్టిన ఫ్లెక్సీలు తొలగించి తిరిగి పనులు చేపిస్తున్నారు కొందరు చోటా లీడర్లు. ఇదేంటని అడిగిన వారిని సైతం బెదిరుంఒఉలకు దిగుతూ.. నిర్మాణాలను దగ్గరుండి మరీ చేపడుతున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. కాగా బోర్డులు తొలగించి నిర్మాణాలు చేస్తున్నారన్న విషయం తెలుసుకున్న పంచాయతీ అధికారులు మళ్ళీ సదరు నిర్మాణ దారులకు నోటీసులు జారీ చేశారు.

**–అడ్డకత్తెరలో పోక చెక్కలా పంచాయతీ సిబ్బంది పరిస్థితి**

చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలని పంచాయతీలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం పక్కన పెడితే కనీసం ఆ కట్టడాలపై నోటీసులు ఇవ్వడానికి కూడ పంచాయతీ సిబ్బంది ముందూ వెనుకా అలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవల కొత్తగూడెం ఖమ్మం రహదారిలో




కోర్టు వివాదంలో ఉన్న భూమిలో నిర్మాణదారులకు నోటీసులు ఇవ్వడానికి వెళ్లిన పంచాయతీ అధికారులపై సదరు నిర్మాణదారులు దుర్భాషలాడుతూ దాడులు చేయబోయారు. ఇలాంటి పరిస్థితుల్లో తమ విధులను ఎలా నిర్వహించాలో అర్థం కాక పంచాయతీ సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు. కలెక్టర్, పై అధికారుల ఆదేశాల మేరకు 18 ఎకరాల భూమిలో నిర్మాణం చేపడుతున్న వారిపై, ఖమ్మం కొత్తగూడెం ప్రధాన రహదారిలో కోర్ట్ వివాదంలో ఉన్న భూమిలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టిన వారి వద్దకు నోటీసులు ఇవ్వబోగా పంచాయతీ సిబ్బందిని చోటా మోట లీడర్లు, నిర్మాణం చేపడుతున్న వారు భయంభ్రాంతులకు గురి చేసే విధంగా వారిపై విరుచుకుపడుతూ మీరేం చేస్తారో చేసుకోండి మాకు రాజకీయ అండదండలు ఉన్నాయని మంది మార్బలంతో జులుం ప్రదర్శిస్తూ పంచాయతీ సిబ్బందిని ఇబ్బంది పెడుతున్నారు. ఈ క్రమంలో పంచాయతీ సిబ్బంది పరిస్థితి అటు రాజకీయ ఒత్తిడి, ఇటు అధికారుల ఆదేశాల అమలు మధ్య అడ్డకత్తెరలో పోక చెక్కలా మారింది.

**–కలెక్టర్ మేడం... జర చూడండి..**

జిల్లా కలెక్టర్ ఆధేశాలు జారీ చేసినా విద్యానగర్ లో లా అండ్ ఆర్డర్ అదుపుతప్పి ఘర్షణ వాతావరణం ఏర్పడే పరిస్థితి ఉన్న నేపథ్యంలో కోర్టు వివాదంలోని 18 ఎకరాల భూమిలో, ప్రధాన రహదారిపై ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులు ఆపేలా కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కలెక్టర్ ను కోరుతున్నారు. చోటామోటా లీడర్లు తాయిలాల కోసం అక్రమ నిర్మాణదారులకు అండగా నిలబడుతున్నారని, వివాదంలో ఉన్న 18 ఎకరాలతో పాటు హైకోర్టు పరిధిలో ఉన్న అనుమతి లేని నిర్మాణదారులతో పాటు వారికి అండగా నిలుస్తున్న చోటామోటా లీడర్లపై చర్యలు తీసుకుని విద్యానగర్ కాలనీలో జరుగుతున్న నిర్మాణాలను హైకోర్టు ఆదేశాలు వెలువడే వరకు ఆపాలని చుంచుపల్లి మండల వాసులు కోరుతున్నారు.

# మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసానికి లేఖ




సదరు లేఖపై 36 మంది కౌన్సిలర్లకు గాను 22 మంది కౌన్సిలర్లు సంతకాలు చేశారు. గత నాలుగేళ్ళుగా చైర్‌పర్సన్‌గా ఉన్న కాపు సీతాలక్ష్మీ అనేక అక్రమాలకు పాల్పడుతూ మున్సిపాలిటీ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా 36 మంది కౌన్సిలర్లలో 50% మంది మహిళా కౌన్సిలర్లు ఉన్నప్పటికి వారిని కూడా పట్టించుకోవడం లేదని కలెక్టర్‌కు అందించిన ఫిర్యాదులో పేర్కొన్నారు. గత కొంతకాలంగా కౌన్సిలర్లను ఇబ్బందులకు గురిచేసే విధంగా చైర్‌పర్సన్ వ్యవహరిస్తున్నారని వివరించారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో ప్రధానంగా ఉన్న కిన్నెరసాని మంచినీటి జలాల పథకానికి మరమత్తులు చేయించకుండానే చేయించినట్లు మున్సిపల్ సమావేశాల్లో తీర్మానం చేయించి డబ్బు ఖాజేస్తున్నారని ఆరోపించారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో 36 మంది కౌన్సిలర్లు ఉండగా గత ఎన్నికల్లో 26 మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ తరపున విజయం సాధించారు. ఈ క్రమంలోనే ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగింది. ఈ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ గుర్తుపై తంగెళ్ళ లక్ష్మణ్ ఒక్కరే గెలుపొందారు. బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడంతో ఎక్కువ శాతం కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు చేసినప్పటికి కాంగ్రెస్ నాయకులు మాత్రం వారికి అవకాశం కల్పించలేదు. బిఆర్ఎస్ పార్టీలో గెలిచిన కౌన్సిలర్ల మధ్యలోనే అంతర్గత పోరుతో అధిపత్యం సాధించేందుకు ఒకరినొకరు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ వార్డుల్లో అభివృద్ధి కోసం విడుదల చేసిన నిధులను ఆయా వార్డులకు కేటాయించడమే కాకుండా ఆ పనులు కాంట్రాక్ట్ పద్దతిలో పొందిన కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించకముందే తనకు ముందుగానే కమీషన్ ఇవ్వాలంటూ మున్సిపల్ చైర్‌పర్సన్ ఇబ్బందులకు గురిచేశారనే విషయాన్ని కూడా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ప్రధానంగా 36వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన భీమా శ్రీవల్లి, 24వ వార్డు కౌన్సిలర్ బాలిశెట్టి సత్యభామలు మున్సిపల్ చైర్‌పర్సన్ పనులపై దృష్టి సారించారు. అయితే కౌన్సిలర్లలోనే ఒక మాజీ కౌన్సిలర్‌ను మధ్యవర్తిగా ఉంచి భీమా శ్రీవల్లి భర్త భీమా శ్రీధర్ చైర్‌పర్సన్ పదవీని కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఈ మేరకు ప్రతి ఒక్క కౌన్సిలర్‌కు రూ. 3 నుండి 4 లక్షల వరకు ముడుపులు ఇచ్చేందుకు కూడా రాయబారాలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుత చైర్‌పర్సన్ తనకున్న రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని వారి చేసే ప్రయత్నాలకు అడ్డు తగులుతున్నారన్న ప్రచారం కూడా జరుగుతుంది. ముఖ్యంగా 36వ వార్డు కౌన్సిలర్ భీమా శ్రీధర్‌పై కలెక్టర్‌కు అందించిన లేఖలో సంతకాలు చేసిన 22 కౌన్సిలర్లలో ఎక్కువమందికి నమ్మకం లేకపోవడం గమనార్హం. ముందుగా అనుకున్న విధంగా తమకు డబ్బులు ఇస్తారో లేదోనన్న సంశాయాన్ని మధ్యవర్తి వద్ద తర్జనభర్జనలు పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్తితిని గమనించిన మధ్యవర్తిగా ఉన్న మాజీ కౌన్సిలర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు కాకముందే ఓటు వేసిన కౌన్సిలర్లకు ఇస్తానన్న డబ్బును తన వద్ద డిపాజిట్ చేయాలంటూ చైర్‌పర్సన్ పదవీపై ఆశలు పెంచుకున్న భీమా శ్రీవల్లి భర్తను ఆదేశించినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. అయితే కలెక్టర్‌కు అందించిన లేఖలో పేర్కొన్న 22 మంది కౌన్సిలర్లలో ఇద్దరు స్వతంత్ర్య కౌన్సిలర్లు మరో ఇద్దరు కూడా ఆ సంతకాలతో తమకు సంబంధం లేదంటూ తోటి కౌన్సిలర్ల వద్ద చెపుతున్నట్లు తెలుస్తోంది. కౌన్సిలర్లు ఇచ్చిన అవిశ్వాస లేఖను పరిశీలించిన అనంతరం కలెక్టర్ ప్రత్యేక కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఈ ప్రత్యేక సమావేశంలో నూతన మున్సిపల్‌చైర్‌పర్సన్ ఎన్నిక జరుగుతుందా.... లేదా.. అన్నది వేచి చూడాల్సిందే...

## శాసనమండలి ఎన్నికలకు పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**– విలేకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసనమండలికి జరుగనున్న ఎన్నికలకు పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో శాసనమండలి ఎన్నికల్లో పట్టభద్రులు ఓటు హక్కు నమోదుపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 2020 వరకు డిగ్రీ లేదా ఏదేని తత్సమాన విద్యార్హతలలో పట్టభద్రులైన వారు నమోదు చేసుకోవాలని, జిల్లాలో ఇప్పటి వరకు 7486 మంది మాత్రమే ఓటుహక్కు నమోదు చేసుకున్నారని చెప్పారు. 2021 పట్ట భద్రుల ఎన్నికల్లో 42679 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారని చెప్పారు. ఓటుహక్క నమోదుకు ఫారం 18 ద్వారా అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లోను మరియు కొత్తగూడెం, భద్రాచలం ఆర్డిఓ కార్యాలయాల్లోను దరఖాస్తులు స్వీకరిస్తారని, ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేయడానికి అవకాశం ఉన్నట్లు చెప్పారు. ఓటు హక్కు నమోదుకు ఫిబ్రవరి 6, 2024వ తేది చివరి తేదీ అని చెప్పారు.ఓటర్లు ముసాయిదా ఓటరు జాభితా పరిశీలన చేసుకుని అభ్యంతరాలు తెలియచేయడాని ఫిబ్రవరి 24వ తేది నుండి మార్చి 14వ తేది వరకు స్వీకరించి వచ్చిన అభ్యంతాలు పరిష్కారం తదుపరి తుది ఓటరు జాభితా ఏప్రిల్ 4న ప్రకటిస్తామని చెప్పారు. ఓటరు నమోదు కు దరఖాస్తు చేయు అభ్యర్థులు జిరాక్స్ పత్రాలపై డిజిగ్నేటెడ్ అధికారి లేదా గెజిటెడ్ అధికారులచే అటెస్టేషన్ చేపించాలని చెప్పారు. నమోదు ఫారంతో పాటు ఎన్నికల గుర్తింపు కార్డు, ఆధార్ జిరాక్స్ ప్రతులు జత చేయాలని చెప్పారు. గతంలో ఓటు హక్కు కలిగిఉన్న పట్టబద్రులు తిరిగి ఓటరుగా దరఖాస్తు చేయాలని చెప్పారు. పట్ట భద్రుల నియోజక వర్గం ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో విచారణకు వచ్చిన ప్రభుత్వ సిబ్బందికి ఒరిజనల్స్ చూపించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు, డిపిఆర్వో శ్రీనివాస్, ఎన్నికల విభాగం తహసీల్దార్ దారా ప్రసాద్, నాయబ్ తహసీల్దార్ రంగా ప్రసాద్, సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రండి... దీవించండి...!

ఖమ్మం సూర్య బ్యూరో : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు, ఖమ్మంజిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద రెడ్డి తనయుడు లోహిత్ రెడ్డి వివాహానికి, రిసెప్షన్ కు తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి దంపతులను ఆహ్వానించారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు, పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు కుటుంబ సమేతంగా మంగళవారం సీఎం నివాసానికి వెళ్లి శుభలేఖను అందజేశారు. తప్పకుండా వివాహ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులకు ఆశీర్వాదాన్ని అందజేయాలని సీఎం దంపతులను వారు కోరారు.

## యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో నిరసన

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో శాంతియుతంగా కొనసాగుతున్న భారత్ జోడో న్యాయ యాత్రపై అస్సాంలో బీజేపీ గూండాలు చేసిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ, ఈ రోజు కొత్తగూడెం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మా అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో నిరాటంకంగా సాగిపోతున్న యాత్ర కోట్లాది ప్రజల హృదయాలను కలుపుతూ, వారిని చైతన్యపరుస్తూ దూసుకుపోవడాన్ని బీజేపీ జీర్ణించుకోలేకపోతోందని ఎద్దేవా చేశారు. అందుకే హిమంత్ బిస్వా శర్మ అవినీతి, నిరంకుశ పాలనలో గత కొన్ని రోజులలుగా ఇటువంటి నీచ దుశ్చర్యలకు, కుట్రలకు బీజేపీ పదేపదే పాల్పడుతోందని ఆరోపించారు. ఈ తరహా చర్యలకు స్వస్తి పలకాలని సూచించారు. ఈ నిరసన కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గద్ద నా శేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్ కుమార్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీర్ సురేష్ నాయక్, కొత్తగూడెం టౌన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి కంది శివకుమార్, బాబీ, దీపక్, గౌతం, మోహిన్, అమీర్, రమేష్, విజయ్, శ్యామ్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.



# ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

## -జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్





ఖమ్మం, (సూర్య బ్యూరో)

ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఈ నెల 24న జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికారులతో నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శిశు మరణాలు తగ్గించడానికి చట్టాలు పటిష్టంగా అమలుచేయాలన్నారు. జిల్లాలో నమోదైన గర్భిణులలో ఏప్రిల్, 2023 నుండి ఇప్పటి వరకు ఒక అమ్మాయి ఉన్న గర్భిణులు 519 మంది, ఇద్దరు అమ్మాయిలు ఉన్న గర్భిణులు 123 మందికి అబార్షన్ లు అయినట్లు, ఇట్టి అబార్షన్ లపై సీరియస్ గా విచారణ చేసి, కారణాలు కనుక్కోవాలని, కావాలని, ఆడ పిల్ల అని తెలుసుకొని అబార్షన్ చేయిస్తే, అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి 1000 మంది అబ్బాయిలకు 1050 మంది అమ్మాయిలు రేషియోగా వుండాల్సి వుండగా, జిల్లాలో 905 మంది అమ్మాయిలు మాత్రమే ఉన్నారన్నారు. దత్తత పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో 2546 మంది వివాహం అయి, 5 సంవత్సరాలు దాటి, పిల్లలు లేనివారు ఉన్నట్లు, ఇట్టివారికి దత్తతపై కౌన్సిలింగ్ ఇచ్చి చైతన్యం తేవాలన్నారు. దత్తతకు దరఖాస్తు చేసుకున్న తర్వాత పిల్లలు కలిగితే, దత్తత రద్దు చెడుకోవచని తెలియజేయాలన్నారు. కారా (సెంట్రల్ ఆడప్షన్ రెగ్యులేషన్ అథారిటీ) ఆమోదం లేకుండా చట్టపరంగా దత్తత చెల్లదన్నారు. బంధువుల పిల్లల దత్తతలో కూడా కారా ద్వారా జరగాలని ఆయన తెలిపారు. ప్రతి సూపర్వైజర్ తమ పరిధిలో కనీసం 5 గురిని దత్తతకు సిద్ధం చేయాలన్నారు. సామ్, మామ్ పిల్లలను గుర్తించి వారికి పౌష్టికాహారం, చికిత్సను అందించి ఆరోగ్యవంతులను చేయాలన్నారు. ఆరోగ్యలక్ష్మి ద్వారా గర్భిణులు, బాలింతలకు ఇచ్చే న్యూట్రిషన్ ఆహారం, కేంద్రానికి వచ్చి తినేలాగా ప్రోత్సహించాలన్నారు. అనీమియా కేసులు గుర్తించిన చోట సరైన పర్యవేక్షణ చేసి, మందులు వేసుకునేలా చూడాలన్నారు. అనీ మియా విముక్తి భారత్ క్రింద జిల్లాలోని 22837 మంది 8వ తరగతి నుండి ఇంటర్ అమ్మా యిలకు ఆర్బీఎస్కె బృందం ద్వారా పరీక్షలు నిర్వహించి, తదనుగుణంగా చికిత్స అందించనున్నట్లు ఆయన అన్నారు. ఆరోగ్యలక్ష్మి, ఎస్ఎన్సి క్రింద నమోదులు జరిగేలా చూడాలన్నారు. గర్భిణుల ఏఎన్సి నమోదులు చేపట్టాలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో క్రియాశీలకంగా పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా చేపట్టిన సంతకాల సేకరణ లో కలెక్టర్ సంతకం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, జిల్లా విద్యాధికారి ఇ. సోమశేఖరశర్మ, వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## -టిఎస్ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డికి టిఆర్ఎస్వికెఎస్ వినతి



ఖమ్మం, (సూర్య బ్యూరో)

జిల్లాలో విద్యుత్ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిఆర్ ఎస్వికెఎస్ నాయకులు కోరారు. ఈమేరకు వారు మంగళవారం రాత్రి ఖమ్మం కు విచ్చేసిన టిఎస్ఎన్పిడిసిఎల్ సి యండి కర్నాటి వరుణ్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లా లో ని 33/11కెవి సబ్ స్టేషన్ లలో ఇద్దరు ఆపరేటర్లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని,దీనివల్ల వారిపై పనిభారం పెరిగి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సమస్య ను పరిష్కరించేందుకు సబ్ స్టేషన్ లలో నలుగురు ఆపరేటర్ లను ఒక వాచ్ మెన్ ను నియమించాలని కోరారు. అదేవిదంగా ఫీల్డ్ కార్మికులకు మిగతా ఉద్యోగుల మాదిరి గా వారాంతపు సెలవు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా ఖాళీగా ఉన్న కింది స్థాయి ఉద్యోగుల పోస్టుల ను నిబంధనల ప్రకారం వెంటనే భర్తీ చేయాలని అన్నారు. బిల్లులు వసూలు చేసే క్రమంలో గదులు లేక రోడ్లపైనే బిల్లులు వసూలు చేస్తున్నారని ఈ సమస్య పరిష్కారానికి గది నిర్మించాలని కోరారు. అలాగే బిల్ కలెక్టర్లను, స్పాట్ బిల్లర్లను,అన్ మెండ్ వర్కర్లను ఆర్టిజన్ లు గా గుర్తించాలని లేదా ఫిక్స్ డ్ సాలరీ అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించి విద్యుత్ కార్మికుల ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు బానోత్ ఉ పేందర్,యు.శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ లు షరీఫ్ మియా, శేషగిరి,ట్రెజర్ కృష్ణ మూర్తి, నాయకులు కోటేశ్వర రావు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నా ప్లాటు ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రికి వినతి

## -తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రం అందించిన బాధితురాలు పాలకుర్తి జ్యోతి



ఖమ్మం, (సూర్య బ్యూరో)

తెలంగాణ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ను కలిసిన పాలకుర్తి జ్యోతి నా ప్లాటు ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించుకున్నారు . ఖమ్మం నగరంలో వైరా రోడ్డు మైసమ్మ గుడి పక్కన 2004లో ప్రభుత్వ స్థలం 100 గజాలు నాకు కేటాయించారు . ఆ స్థలంలో దేవుడు సామాగ్రి పూలు కొబ్బరికాయలు అమ్ముకొని జీవనం కొనసాగించేవాళ్ళం రాను రాను మైసమ్మ గుడి డెవలప్ చేసుకుని జీవనం కొనసాగిస్తున్నాను . 2018లో ఇల్లు కట్టుకుంటుంటే కార్పొరేటర్ చావా నారాయణ , బికసాని జస్వంత్ , ఆళ్ల అంజిరెడ్డి నా స్థలంపై కన్నేసి దొంగ పత్రాలు పుట్టించి మా ఇంటి వెనక గోడ కలిపి కట్టుకొని మా స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తే అప్పటినుంచి ఇప్పటివరకు గొడవలు జరుగుతూనే ఉన్నాయి అని అన్నారు . టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి మంత్రి అండ దండలతో మమ్మల్ని పోలీసుల తో బెదిరించి దొంగ పత్రాలు సృష్టించి కబ్జా చేశారని ఆరోపించారు . వారిపై అప్పటినుండి ఇప్పటివరకు పోరాటం చేస్తూనే ఉన్నాను కానీ ఫలితం లేకపోయిందని తెలిపారు . గౌరవనీయులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సమస్యల పట్ల ప్రజా వేదికల ద్వారా ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తారని ఆశించి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పేర్కొన్నారు . వారు మాకు తగిన న్యాయం చేస్తారని ఆశిస్తున్నాను వారిని కలవగానే మీ సమస్యను పరిష్కారం చేస్తారని హామీ ఇచ్చారు అని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎరుకుల సంఘం నాయకులు సుధాకర్ , నరసింహ , వెంకటేశ్వర్లు మరియు తెలంగాణ ఉద్యమకారుడు పాలకుర్తి కృష్ణ పాల్గొన్నారు

# ధరణి పోర్టల్ పునర్నిర్మాణంలో రోడ్ మ్యాప్ రూపకల్పనకు

## జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్‌కు ఆహ్వానం

ఖమ్మం, (సూర్య బ్యూరో)

ధరణి పోర్టల్ పునర్నిర్మాణంలో భాగంగా రోడ్ మ్యాప్ రూపొందించేందుకు ధరణి కమిటీ ఆహ్వానం మేరకు బుధవారం హైదరాబాద్ లో సమావేశానికి ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ హాజరు కానున్నారు. క్షేత్ర స్థాయి పరిస్థితులు, జిల్లా కలెక్టర్ల అనుభవాలను తెలుసుకోవాలనే కమిటీ నిర్ణయం మేరకు కొందరు జిల్లా కలెక్టర్లను కమిటీ సమావేశానికి ఆహ్వానించింది. అట్టి ఆహ్వానం మేరకు ఖమ్మం జిల్లా కలెక్టర్ సమావేశంలో పాల్గొని, ధరణి పోర్టల్ అమలుపై తమ క్షేత్ర స్థాయి అనుభవాలు కమిటీతో పంచుకోనున్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ల ఓటర్ నమోదు వంద శాతం పూర్తి చేయాలి

## - అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్



ఖమ్మం, (సూర్య బ్యూరో )

ఎమ్మెల్సీ ఎన్నికలకు వంద శాతం పట్టభద్రులు ఓటరుగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, తహసీల్దారులతో ఎమ్మెల్సీ ఓటరు నమోదు, ఎస్ఎస్ఆర్-2024 దరఖాస్తుల పరిష్కారం, ఇతర రెవిన్యూ అంశాలపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు 24 వేల మంది పట్టభద్రులు నమోదు చేసుకున్నట్లు, నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలన్నారు. ఎస్ఎస్ఆర్-2024 కు సంబంధించి 4 వేల దరఖాస్తులు పెండింగ్ ఉన్నట్లు, వెంటనే దరఖాస్తుల పరిష్కారం చేయాలన్నారు. ధరణి, పెండింగ్ స్లాట్ లు, కోర్ట్ కేసులు, బల్క్ సమస్యలు, మీ సేవ దరఖాస్తులపై దృష్టి పెట్టి, పరిష్కార చర్యలు వేగవంతం చేయాలన్నారు.

# సర్టిఫికెట్ల కోసం ప్రదక్షిణలు

## -లబోదిబో మంటున్న ప్రజలు

## -తీరుమారని అధికారులు

ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :-

ఖమ్మం ఆర్డిఓ ఆఫీస్ లో డెత్ సర్టిఫికెట్ వివిధ సర్టిఫికెట్లకు కోసం వచ్చే వారు నరకయాతన పడుతున్నారు. మొరపెట్టుకుంటున్న బాధితురాలు గత ఒక సంవత్సరం నుండి ఇప్పటివరకు ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామానికి చెందిన గుంజులూరి భాగ్యమ్మ తన భర్త డెత్ సర్టిఫికెట్ కోసం ఆర్డిఓ ఆఫీస్ నుండి ఎంఆర్ఓ ఆఫీస్ కి ఎంఆర్ఓ ఆఫీస్ నుండి ఆర్డిఓ ఆఫీస్ కి తిరుగుతున్న సర్టిఫికెట్ మాత్రం ఆక్సెప్ట్ అండ్ రిజెక్ట్ మాత్రం చేయడం లేదు. ఆ సర్టిఫికెట్ లేకపోతే పింఛన్ కి అప్లికేషన్ తీసుకోవట్లేదని అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడు లేడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్కడ మాత్రం ఎవరు పట్టించుకోవడం లేదు ఎన్ని రోజులైనా తిరిగి తిరిగి నా కాళ్లు నొప్పులు తీస్తూనే ఉన్నాయి. తప్ప అక్కడ మాత్రం పని జరగడం లేదు దయచేసి నా సర్టిఫికెట్ ఇప్పించగలరని వేడుకుంటుంది.



Transaction Details

| | | | |
|---|---|---|---|
| Transaction Id: | TTLRBD022001279298 | Application No: | LRBD022001279298 |
| Name: | GUNJULURI NARESH | Service Name: | LATE REGISTRATION OF DEATH |
| Transaction Date : | 06/06/2020 | Amount: | 165 |
| Status: | Open | Remarks: | NA |
| Approved / Rejected Date: | NA | Print Date: | NA |
| Printed By: | NA | Franchisee Id/ VLE Id: | TS-FNG016-3 |
| District : | KHAMMAM | Mandal : | Mudigonda |

# ఖమ్మం నగరాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

## – నగరపాలక సంస్థ సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల







**ఖమ్మం, (సూర్య బ్యూరో)**

ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి తో కలిసి, అధికారులతో నగర అభివృద్ధి పై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం నగరాన్ని సానిటేషన్, ప్లానింగ్, టౌన్ ప్లానింగ్ తదితర అన్ని విభాగాల్లో మోడల్ గా వుండేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం నగర జనాభా 4 లక్షల 23 వేలకు చేరుకున్నట్లు, 69.50 ఎంఎల్డి త్రాగునీటి సరఫరా చేస్తున్నట్లు, వేసవిలో నగరంలోని ఏ ప్రాంతంలో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పరిశుభ్ర నగరంగా ఖమ్మం కు పేరు రావాలని, ఈ దిశగా కార్పొరేషన్ ప్రతి విభాగ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పారిశుద్ధ్య సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సంవత్సరం వివిధ గ్రాంట్ల క్రింద రూ. 113 కోట్ల 24 లక్షలతో 574 పనులు చేపట్టినట్లు, ఇందులో 488 పనులు పూర్తి కాగా, 19 పనులు పురోగతిలో, 67 పనులు ఇంకనూ ప్రారంభించలేదని ఆయన తెలిపారు. పూర్తి అయిన పనులకు ఇప్పటి వరకు రూ. 24 కోట్ల 72 లక్షలు చెల్లించినట్లు ఆయన అన్నారు. పురోగతిలో ఉన్న పనుల పూర్తికి చర్యలు వేగం చేయాలన్నారు. సుడా ద్వారా రూ. 45 కోట్ల 7 లక్షలతో 48 పనులు మంజూరుకాగా, 38 పనులు పూర్తి అయినట్లు, రూ. 28 కోట్ల 89 లక్షలు ఖర్చు చేయగా, ఇంకనూ రూ 5 కోట్ల 61 లక్షలు చెల్లించాల్సి ఉందన్నారు. పబ్లిక్ హెల్త్ విభాగం ద్వారా ఈ సంవత్సరం డిఎంఎఫ్టి క్రింద రూ. 10 కోట్లు, 15వ ఆర్థిక సంఘం ద్వారా రూ. 2 కోట్లు, 15వ ఆర్థిక సంఘం టైడ్ ద్వారా రూ. 3.70 కోట్లు 13 పనులకు మంజూరు కాగా, 3 పనులు పూర్తి అయినట్లు, 2 పనులు పురోగతిలో ఉండగా, 8 పనులు ఇంకనూ ప్రారంభించలేదని ఆయన అన్నారు. గత 5 సంవత్సరాల్లో ట్యాక్సుల ద్వారా రూ. 110.53 కోట్లు, అద్దెల ద్వారా రూ. 3.78 కోట్లు, ఇంజనీరింగ్ విభాగం ద్వారా రూ. 5.10 కోట్లు, టౌన్ ప్లానింగ్, బిల్డింగ్ అనుమతుల ద్వారా రూ. 92.56 కోట్లు, ట్రేడ్ లైసెన్స్ ల ద్వారా రూ. 3 కోట్లు, పట్టణ ప్రగతి గ్రాంట్లు రూ. 55 కోట్లు, ఇతర గ్రాంట్ల ద్వారా రూ. 122.84 కోట్లు, నీటి పన్ను ద్వారా రూ. 13.01 కోట్లు, మొత్తంగా రూ. 405.82 కోట్ల రెవిన్యూ వచ్చినట్లు ఆయన అన్నారు. 2023-24సంవత్సరానికి రూ. 3984.07 లక్షల పన్ను వసూలు డిమాండ్ ఉండగా, ఇప్పటి వరకు రూ. 1751 లక్షలు వసూలు అయినట్లు, పక్కా ప్రణాళికతో 100 శాతం వసూళ్లు చేయాలన్నారు. 2020 నుండి 2023 వరకు సుడా ద్వారా 1155 అనుమతులు ఇవ్వగా, రూ 3301.84 లక్షలు వసూలు అయినట్లు ఆయన అన్నారు. నగర పాలక సంస్థ లో 385 రెగ్యులర్ పోస్టులకు గాను 229 మంది పనిచేస్తున్నట్లు, 156 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. 1013 మంది వివిధ విభాగాల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. అవుట్ సోర్సింగ్ సిబ్బందికి నెలకు రూ. 196.35 లక్షలు చెల్లిస్తున్నట్లు మంత్రి అన్నారు. విలువైన ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలు, ఆక్రమణకు గురైన స్థలాలు, ఎన్ఎస్పి స్థలాలు ఎక్కడ ఎంత మేర ఉన్నాయి నివేదిక సమర్పించాలని, ఆక్రమనలపై వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చిన చోట, పట్టాలు పొందిన వారే వుంటున్నారా, లేక అమ్మడం ఇతరత్రా జరిగిందా విచారణ చేసి, చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్ఎస్పీ భూమి ఏ ఏ అవసరాలకు ఎవరెవరికి ఎంత కేటాయించింది నివేదిక సమర్పించాలన్నారు. లకారం, ఖానాపురం, మున్నేరు, ధాంసలాపురంల వద్ద బఫర్ జోన్ డిమార్కు చేసి, నిర్మాణాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. రోడ్ల విస్తరణతో నగర సుందరీకరణ అవుతుందని, నగరంలో వచ్చే 25 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏ ఏ ప్రదేశాల్లో రోడ్ల విస్తరణ ఆవశ్యకత వుందో పరిశీలన చేసి, నివేదిక సమర్పించాలన్నారు. సమీక్షలో సుడా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ కు మార్పులపై చర్చించారు. ఇల్లందు క్రాస్ రోడ్, ముస్తఫానగర్ ప్రాంతాల్లో కమర్షియల్ కేటగిరీలుగా ఉండగా, రెసిడెన్షియల్ కేటగిరీలుగా, ప్రకాష్ నగర్ నుండి ధాంసలాపురం రోడ్, గోళ్లపాడు ఛానల్ అభివృద్ధి, బొక్కలగడ్డ, వెంకటేశ్వర నగర్ ప్రాంతాల్లో మున్నేరు నది నుండి 50 మీటర్ల బఫర్ జోన్ లకు ఆలోచన చేయాలన్నారు. ప్రాజెక్టులకు ప్రణాళికలు చేసి, నివేదిక సమర్పించాలని, రాష్ట్ర, కేంద్రం నుండి నిధులు తెస్తానని, ప్రాజెక్టుల ద్వారా కల్పించే వినోదానికి ట్యాక్స్ వసూలు చేయాలని, ట్యాక్స్ ద్వారా అట్టి ప్రాజెక్టు అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. తల్లిదండ్రుల దయవల్ల మంచి పొజిషన్ వచ్చిందని, ఈ పొజిషన్ లో మనం చేసే కష్టం వల్ల మంచి పేరు రావాలని, మనకు సంతృప్తి కలగాలని ప్రజలకు సౌకర్యాలు మెరుగుడాలని మంత్రి అన్నారు. అధికారులు స్వేచ్ఛ గా, స్వతంత్రంగా, ఒత్తిడి లేకుండా పనిచేయాలని, నిబద్ధతతో నగర అభివృద్ధి, ప్రజలకు సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టి ఖమ్మం నగరానికి మంచిపేరు తేవాలని మంత్రి తెలిపారు.ఈ సమీక్ష లో ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణ లాల్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సీజర్ మానిటరింగ్ సిస్టంను పకడ్బందీగా అమలు చేయాలి

## –జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**ఖమ్మం,(సూర్య బ్యూరో)**

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ నిరోధం పట్టుకున్న నగదు, మద్యం వివరాల నిర్వహణకు ఎన్నికల సీజర్ మానిటరింగ్ సిస్టం (%జూమీా%)ను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు పంకజ్, సంతోష్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా సీజ్ చేసే నగదు, మద్యం వివరాలను ఈ ఎస్ఎంఎస్ పోర్టల్ లో మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయవచ్చని, డేటా నిర్వహణ, జిల్లా ఎన్నికల అధికారులు,రాష్ట్ర సి ఈ ఓ లు, జిల్లా, రాష్ట్రస్థాయి నోడల్ అధికారుల పాత్ర, తదితర అంశాలపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల సీఈవోలు, జిల్లా ఎన్నికల అధికారులతో వారు మంగళ వారం న్యూ ఢల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న సందర్భంలో పట్టుకునే నగదు, మద్యం కు సంబంధించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో 25 ఏజెన్సీలను గుర్తించడం జరిగిందని, ఇందులో భాగంగా అనుసరించవలసిన పద్ధతులు, ఎఫ్ ఎస్ టి బృందాలు,వ్యయ నిర్వహణ కమిటీలు ఆప్ ద్వారా డేటా నమోదు, జిల్లా ఎన్నికల అధికారుల బాధ్యతలు ,అదే సమయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారుల బాధ్యతలు, తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ విడత ఎన్నికలలో నగదు ,మద్యం సీజ్ చేసిన తర్వాత వాటి విడుదలకు సంబంధించిన వివరాలను సైతం యాప్ లో పొందు పరచనున్నట్లు వారు వెల్లడిరచారు. అంతేకాక నగదుకు సంబంధించి క్యూఆర్ కోడ్ ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా గత ఎన్నికలలో రూపొందించిన క్యూఆర్ కోడ్ ను 1 లక్ష 38 వేలమంది వినియోగించడం జరిగిందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన అనంతరం ఈ యాప్ ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకురాన ంన్నట్లు వారు వెల్లడిరచారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, ఆదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అదనపు డి.సి.పి.ప్రసాద రావు, డి.అర్.డి.ఓ. పి.డి. విద్యచందన, డిసిఓ విజయకుమారి, జె.డి. పశు వేణుమనోహర్, డి.డబ్లు.ఎం.ఓ.సుమ, డి.ఎం.సివిల్ సప్లయస్.శ్రీలత, ఎల్.డి.ఎం.శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, సి.పి.ఓ. శ్రీనివాస్, ఎలక్షన్ సూపరింటెండెంట్ రాంబాబు తదితర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## –జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**ఖమ్మం (సూర్య బ్యూరో)**

తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల – హైదరాబాద్, పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఖమ్మం జిల్లా వారి ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించే పశు వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ పేర్కొన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ చాంబర్లో పశువైద్య శిభిరంకు సంబంధించి రూపొందించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పశువైద్య శాఖ అధికారి వేణుమనోహర్రావు మాట్లాడుతూ "జాతీయ సేవా పథకం"లో భాగంగా మధిర పరిసర ప్రాంతాలలో 01-02-2024 నుండి వారం రోజులు "పశు వైద్య శిబిరాలు" నిర్వహించబడుతయాని శిభిరంలో నిపుణులైన అధ్యాపక బృందం, పశు వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. పశు వైద్య శిబిరాల నిర్వహణ కార్యక్రమాన్ని సిద్దినేని గూడెం గ్రామం వద్ద రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క "ప్రారంభోత్సవ" చేస్తారన్నారు. శిభిరంలో ప్రధానంగా పిండ మార్పిడి ప్రక్రియ, రాజశ్రీ కోళ్ల పంపిణీ, ఖనిజ లవణాల మిశ్రమం, వివిధ రకాల వ్యాధుల చికిత్స) ఫిబ్రవరి 1వతేదీ నుండి 7వతేదీ వరకు పశు గర్భకోశ వ్యాది చికిత్సా శిబిరాల నిర్వహించి సూచనలు అందచేస్తారన్నారు. పశువైద్య శిభిరంలో ప్రొఫెసర్ డాక్టర్ ఉదయ్ కుమార్ ప్రిన్సిపాల్ వెటర్నరీ కాలేజీ, డాక్టర్ వెంకటరమణ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ గైనకాలజిస్ట్, ప్రొఫెసర్ డాక్టర్ అనుమోలు విజయ్ గారు, సంయుక్త సంచాలకు డాక్టర్ వేణుమనోహర రావు తదితరులు పాల్గొంటారన్నారు.

# 23వ వార్డు కూలీ లైన్లో వీధి కుక్కలు స్వైర విహారం

**- వీధి కుక్కల దాడిలో 3 మేకలు మృతి**
**ఆరు మేకలకు తీవ్ర గాయాలు**
**-కుక్కలు కోతులు దాడిలో ముగ్గురికి గాయాలు.**
**- వీధి కుక్కలను కోతులను తక్షణమే పట్టించాలి...**
**వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి , వార్డు ప్రజలు డిమాండ్...**




కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) - కొత్తగూడెం మున్సిపాలిటీ 23వ వార్డు కూలీ లైన్ లో వీది కుక్కలు గాజుల శ్రీనివాస్ ఇంట్లో చొరబడి వారు సాదుకుంటున్న మేకల పై దాడి చేసి మూడు మేకలను చంపడంతో పాటు ఆరు మేకలను తీవ్ర గాయాలు పాలు చేయడం జరిగింది. దీనితో గాజుల శ్రీనివాస్ ఉపాధి కోల్పోయి మొత్తం రూ 1లక్ష వరకు ఆర్థిక నష్టం జరిగింది. విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి వార్డు పెద్దలు, ప్రజలు హుటాహుటిన సంఘటన స్థలము చేరుకొని శ్రీనివాసును పరామర్శించి అధికారులకు గౌర మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించి వృద్ధులను, పిల్లలను ,మేకలను కుక్కలు... కోతులు స్వైర విహారం చేస్తూ గాయపరుస్తూ భయభ్రాంతులకు గురిచేస్తు దాడులు చేస్తున్నాయని తక్షణమే పట్టించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. అదేవిధంగా జిల్లా కలెక్టర్ కి మెసేజ్ పంపించడం కూడా జరిగింది. స్పందించిన మున్సిపల్ కమిషనర్ రఘు సంఘటన స్థలానికి మున్సిపల్ అధికారులను సానిటరీ ఇన్స్పెక్టర్, జవాను పంపించి కుక్కలను పట్టిస్తామని కోతులను కూడా బోన్లు తెప్పించి పట్టిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ తోపాటు పెద్దలు ప్రజలు వీధి కుక్కలను కోతులను తక్షణమే పట్టించాలని తీవ్రంగా నిరసన తెలియజేస్తూ వార్డులో ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. వీధి కుక్కలను కోతులను పట్టించి సమస్యను తక్షణం పరిష్కరించకపోతే ప్రజలందరిని సమీకరించి మునిసిపల్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

## తెలంగాణ రవాణా శాఖ కానిస్టేబుల్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి,అధ్యక్షుల ఎన్నిక.




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖ 4 వ జోన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు చెందిన పాల్వంచ రవాణా శాఖ ఆర్టిఏ చెక్ పోస్ట్ లో పనిచేస్తున్న నంది శివయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా హనుమకొండకు చెందిన ఏ.రామకృష్ణ ఎన్నికయ్యారు. ఈనెల 22వ తేదీన హైదరాబాదులో జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ట్రెజరర్ గా ఖమ్మం పట్టణానికి చెందిన బడే సాహెబ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో తమ యూనియన్ కు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించే దిశగా తాము బాధ్యత తీసుకుంటామని తెలిపారు. తమపై నమ్మకం ఉంచి నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకున్న సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామపంచాయతీ ట్రాక్టర్ పల్టీ డ్రైవర్ మృతి




గుండాల, సూర్య (మేజర్ న్యూస్) - గ్రామపంచాయతీ ట్రాక్టర్ పల్టీ కొట్టడంతో డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సాయనపల్లి గ్రామపంచాయతీ ట్రాక్టర్ నీళ్ల ట్యాంకర్ తో హరితహారం మొక్కలకు నీళ్లు పోస్తున్న క్రమంలో సాయనపల్లి గుండాల రహదారిలోని జమ్మిచెరువు సమీపంలో పల్టీ కొట్టింది. ట్రాక్టర్ నడుపుతున్న సాయన పల్లి గ్రామానికి చెందిన బొమ్మెర్ల రామ్మూర్తి (30) అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి గుండాల ఎస్సై కిన్నెర రాజశేఖర్ చేరుకొని జెసిబి సహాయంతో ట్రాక్టర్ ను పైకి లేపి శవాన్ని తీశారు. శవాన్ని పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి శవ పరీక్ష నిమిత్తం ఇల్లందు తరలించి దర్యాప్తు చేపట్టారు. మృతునికి భార్య, తల్లిదండ్రులు, అన్నా, ఒక చెల్లి ఉన్నారు. అతని మృతితో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుని కుటుంబానికి ప్రభుత్వం రూ 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని గ్రామస్తులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కోరుతున్నారు.

## బొమ్మెర రామ్మూర్తి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**-సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ు ఐఎఫ్టియు డిమాండ్**

గుండాల, సూర్య (మేజర్ న్యూస్) -మండలపరిధిలోని సాయన పల్లి గ్రామపంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న బొమ్మెర రామ్మూర్తి కుటుంబాన్నిప్రభుత్వం ఆదుకోవాలని న్యూ డెమోక్రసీ, ఐఎఫ్టియు నాయకులు యాసారపు వెంకన్న,పర్శక రవి, గడ్డం లాలయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్ బొమ్మెర రామ్మూర్తి గ్రామపంచాయతీ ట్రాక్టర్ తో చెట్లకు నీళ్లు పడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు నీళ్ల ట్యాంకర్ బోల్తా పడటంతో చనిపోయారని బొమ్మెర రామ్మూర్తి కుటుంబానికి ప్రభుత్వం పది లక్షలు రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలోఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ప్రభుత్వమే ఈ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



## నూతన భూగర్భ గనుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలి

**- కార్మికుల సొంతింటి పథకంపై ద్రుష్టి సారించండి**
**- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**
**-సింగరేణి సిఎండిని కలిసిన సిపిఐ, ఏఐటీయూసీ బృందం**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- కోల్ బెల్ట్ ప్రాంతాల్లో ప్రతిపాదనలో ఉన్న నూతన ప్రాజెక్టులతోపాటు, కొత్త భూగర్భ గనుల ఏర్పాటుపై సింగరేణి యాజమాన్యం దృష్టి సారించాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషాతో కలిసి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను కలిసి చర్చించారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ గడిచిన దశాబ్ద కాలంగా ఒక్క నూతన భూగర్భగనిని ప్రారంభించలేదని, గత ప్రభుత్వం నూతన గనులు ఏర్పాటైచేస్తామన్న హామీ అమలు చేయలేదన్నారు. సింగరేణి ప్రాంతాల్లో ఎంతోమంది యువకులు ఉపాధిలేక వలసబాట పెట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. బొగ్గు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలని కోరారు. కార్మికుల సొంతింటి పథకంపై యాజమాన్యం ద్రుష్టి సారించాలని, పదవి విరమణ అనంతరం అద్దె ఇండ్లలో ఉండాల్సిన దుస్థితి ఏర్పడుతోందన్నారు. గతంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘంతో చేసుకున్న ఒప్పందంమేరకు కార్మికులకు సొంతింటి పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలనీ, సంస్థకు నిరుపయోగంగా ఉన్న ఖాళీ క్వార్టర్లను మాజీ కార్మికుల కుటుంబాలకు కేటాయించాలని, సింగరేణి స్థలాల్లో ఇండ్లు నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎస్ఆర్ నిధులతో ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాలల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, సింగరేణి ఆస్పత్రులను బలోపేతం చేసి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. నిలుపుదల చేసిన జూనియర్ అసిస్టెంట్లకు ఉద్యోగాల్లో చేర్చుకోవాలని కోరారు.

## సంఘవిద్రోహ శక్తులకు సహకరిస్తే కఠిన చర్యలు

**-గుండాల సి.ఐ. రవీందర్.**



గుండాల, సూర్య(మేజర్ న్యూస్) - సంఘవిద్రోహశక్తులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని గుండాల సీఐ రవీందర్ హెచ్చరించారు. మంగళవారం ఆళ్లపల్లి మండలం అడవిరామవరం గ్రామాన్ని ఆళ్లపల్లి ఎస్సై రతిష్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అపరిచిత వ్యక్తులు గ్రామానికి వస్తే తమకు సమాచారం అందించాలని, సంఘవిద్రోహశక్తులకు సహకరించవద్దని సూచించారు. గ్రామంలో నెలకొన్న మౌలిక సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా సహకరిస్తామని అన్నారు. విద్యార్థులను రోజు పాఠశాలకు పంపి మంచిగా చదివించాలని, భవిష్యత్తులో విద్య అనేది వాళ్ల ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువ నాయకుడు గోపి శాస్త్రి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - ఆజాద్ హింద్ ఫౌజ్ రూపకర్త నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలు యువ నాయకుడు చామర్తి గోపి శాస్త్రి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువ నాయకుడు చామర్తి గోపి శాస్త్రి మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో తనదైన శైలిలో పనిచేసి స్వాతంత్ర ఉద్యమకారుడిగా భారత ప్రజల మన్ననలు పొందిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆదర్శప్రాయుడన్నారు. భారతదేశానికి స్వతంత్రం తేవటం కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేశారని వారి త్యాగాలు భారతావానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కక్కిరాల రమేష్, వార్డు సభ్యులు పగడాల రాంబాబు, చిన్నంశెట్టి యుగంధర్, పసుమర్తి పెద్దబాబు, బిజెపి పార్టీ అధ్యక్షులు ధారా నాగేశ్వరరావు, లైన్స్ క్లబ్ బాధ్యులు అత్యం వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి లో నేతాజీ జయంతి వేడుకలు

లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్) - స్థానిక లక్ష్మీదేవి పల్లిలో గల త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోష్ 127వ జయంతి వేడుకను పురష్కరించుకుని నేతాజీ చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. తదుపరి విద్యార్థులనుద్దేశించి త్రివేణి పాఠశాలల డైరెక్టర్స్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతు స్వరాజ్యస్థాపనకై “ఆజాద్ హింద్ ఫౌజ్” స్థాపించి స్వరాజ్య సిద్ధికి తాను కారకుడయ్యారని ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోని ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్, సింగ్, వై.వి. సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొన్నారు.



# మంత్రి పొంగులేటి కార్యాలయంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని విద్యానగర్ కాలనీలోని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తూముచౌదరి, ఆళ్ల మురళి,డాక్టర్.శంకర్ నాయక్, నాగ సీతారాముల ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మీ రక్తాన్ని నాకు ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను ,అన్న మాటలు బ్రిటీష్ వలస పాలన నుండి విముక్తి కోసం పోరాటంలో అసంఖ్యాక భారతీయ యువకులను ప్రేరేపించాయన్నారు. ఇప్పటివరకు జన్మించిన అత్యుత్తమ నాయకులలో ఒకరైన నేతాజీ భారత విముక్తి పోరాటంలో కీలక పాత్ర పోషించారన్నారు. భారతదేశంలో స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పాత్రను గౌరవించటానికి ప్రతి సంవత్సరం జనవరి 23 న సుభాష్ చంద్రబోస్ జన్మదినాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు.సుభాష్ చంద్రబోస్ ఒడిశాలోని కటక్‌లో సంపన్న కుటుంబంలో జన్మించారని తెలిపారు. అతను తన లాభదాయకమైన ఐసిఎస్ పదవిని విడిచిపెట్టి, స్వాతంత్ర్యం కోసం దేశ యుద్ధంలో పాల్గొనడానికి ఇంగ్లాండ్ నుండి భారతదేశానికి తిరిగి వచ్చాడన్నారు. బ్రిటిష్ వారితో పోరాడటానికి, అతను ఆజాద్ హింద్ ఫౌజ్ మిలిటరీ రెజిమెంట్‌ను స్థాపించాడన్నారు. లక్షలాది మంది యువకులు నేతాజీ సోషలిస్టు సూత్రాలు, ఆలోచనల ద్వారా స్వాతంత్ర్య పోరాటాన్ని చేపట్టడానికి ప్రేరేపించబడ్డారని, రాడికల్, డైరెక్ట్ యాక్షన్‌ను ప్రోత్సహించడం, ఫార్వర్డ్ బ్లాక్‌ను స్థాపించడం నుండి బ్రిటీష్ పాలనను ఎదుర్కోవడానికి ఇండియన్ నేషనల్ ఆర్మీని నిర్వహించారని తెలిపారు.తైవాన్‌లో 18 ఆగస్టు 1945న సుభాష్ చంద్రబోస్ జీవితం ఒక రహస్యమైన విమాన ప్రమాదంలో ముగిసిందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ చీకటి కార్తీక్ ,పూణెం శ్రీనివాస్, పాల సత్యనారాయణ రెడ్డి, టీజేఎస్ శివ, దుంపల రాజేష్, వనమా రాము, బాల ప్రసాద్, సుందర్ లాల్ కోరి,సంపత్, రాము, కనకరాజు, గోరేబాబు, ఐఎన్టీయూసీ నాయకులు సోమిరెడ్డి ఎండి రజాక్, భాస్కర్, నాగిరెడ్డి, జెల్లి కిరణ్, భారత్, చిరంజీవి, ఎన్ ఎస్ యూ ఐ మరేశ్, మధు, ప్రణయ్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు కేసులతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి



**–ఉద్యమ నేత తిప్పన సిద్ధులు**

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –ఉద్యమకారులకు కేసులతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని ఉద్యమ నేత తిప్పన సిద్ధులు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన బూర్గంపాడులో తెలంగాణ ఉద్యమకారుల కమిటీ సమావేశం పోడియం నరేందర్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశా నికి ముఖ్య అతిథిగా తెలంగాణ తొలిదశ, మలి దశ ఉద్యమకారులు తిప్పన సిద్ధులు హాజరైయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరవై తొమ్మిది నుండి ఉద్యమకారులకు అన్ని విధాలా అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. అమరవీరుల త్యాగాలతో సాధించు కున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల పరి స్థితి అగమ్యగొచరంగా తయారైందన్నారు. అన్నీ వదులుకొని తెలంగాణ పోరా టంలో పాల్గొన్న ఉద్యమకారులకు గుర్తింపు లేకుండా పోయిందన్నారు. కొత్తగా ఏర్పాటైనా ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి సంక్షేమ పథకాలతో పాటు ఉద్యమకారులకు గుర్తింపు కార్డు, హెల్త్ కార్డుతో పాటు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. అదేవి ధంగా ఉద్యమంకారుల సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేసులతో సంబంధం లేకుండా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇంటికి రూ 5 లక్షలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు తోడేటి సత్యనారాయణ, నల్లమోతు సురేష్, బాగి వెంకటరావు, భూపల్లి నర్సింహారావు, కొక్కొండ ప్రసాద్, బండారి కృష్ణ, మర్రి సాంబి రెడ్డి, శ్రీపాద రవికుమార్, పారుపల్లి శ్రీనివా సరావు, వలదాసు సాలయ్య, అబ్దుల్ అలీ, దామోదర్ రెడ్డి, వెంకటరాములు, శనగ పుల్లయ్య, బొర్రా రాఘవులు, రాంమోహన్, చక్కా నర్సయ్య, భూపతి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఖమ్మం కు ఎంపీ నామ నాగేశ్వరరావు రాక

## రేపు భద్రాద్రి జిల్లా దిశ కమిటీ సమావేశంలో పాల్గొననున్న ఎంపీ నామ



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – బి.ఆర్.ఎస్ లోక్ సభాపక్ష నాయకులు , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీ క్యాంప్ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది.ఈ సందర్భంగా ఉదయం 9 గంటల నుంచి ఖమ్మం జూబ్లీపురలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు అందుబాటులో ఉంటారు.


–రేవు జరిగే భద్రాద్రి జిల్లా దిశ కమిటీ సమావేశానికి ఎంపీ నామ గురువారం జరిగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ కమిటీ సమావేశంలో కమిటీ చైర్మన్ మాలోత్ కవిత తో కలిసి కమిటీ వైస్ చైర్మన్ అయిన ఎంపీ నామ నాగేశ్వరరావు కూడా పాల్గొని, వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు తీరుపై శాఖల వారీగా సమీక్షిస్తారు. ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి నామినేటెడ్ సభ్యులు, ఎంపీపీ లు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఆయా శాఖలకు సంబంధించిన సమగ్ర వివరాలతో సకాలంలో సమావేశానికి హాజరు కావాలని ఎంపీ నామ నాగేశ్వరరావు కోరారు.

# పిఆర్ టియు క్యాలెండర్ ఆవిష్కరణ..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మంగళవారం పిఆర్ టియు మండల అధ్యక్షులు జయకర్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ పిఆర్ టియు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పిఆర్ టియు పోరాటం ఎంతో ముఖ్యమైందన్నారు.పిఆర్ టియు క్యాలెండర్ ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వెంకటేశ్వర్లు, రమేష్, సుజాత, శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



# అయోధ్యలో ప్రభాకరాచార్యులు కవిత్వానికి స్థానం






అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)– అయోధ్యలోని రామజన్మభూమిలో బాలరాముని ప్రతిష్టామహోత్సవం సందర్భంగా కరింనగర్‌కు చెందిన జాతీయ సాహిత్యపరిషత్ జాతీయ స్థాయిలో ప్రచురించిన “అయోధ్య” సంకలనంలో అశ్వారావుపేటకు చెందిన కవి, సాహితీవేత్త డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు వ్రాసిన కవితకు స్థానం లభించింది. శ్రీరాముని మూర్తిమత్వాన్ని వర్ణిస్తూ వ్రాసిన శ్రీరామచంద్రుడు అనే వచన కవిత ఇందులో ప్రచురితమైనది. ప్రముఖ సాహితీవేత్త ,తెలుగుదళం ఛానల్ సిఇఒ నందిశ్రీనివాస్, జాతీయ సాహిత్యపరిషత్ కార్యదర్శి గాజుల రవీందర్ సారథ్యంలో ప్రచురించిన ఈ పుస్తకంలో శ్రీరాముని జీవితాన్ని, రామాయణాన్ని, ఆలయ నిర్మాణం గురించిన వచన, పద్య కవితలు వ్యాసాలు ముద్రితమైనాయి.ఈ పుణ్యకార్యంలో తన కలానికి అవకాశం లభించడం పట్ల కవిగా తన జన్మసార్ధకమైందని ప్రభాకరాచార్యులు అభిప్రాయపడ్డారు. లబ్దప్రతిష్టులైన కవిపుంగవులు, వ్యాసకర్తలచే రూపొందించబడి దేశం యావత్తు గర్వించదగిన జాతీయ స్థాయి గ్రంథంలో ప్రభాకరాచార్యులు రచనకు స్థానం లభించడం పట్ల సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా దండాబత్తుల నియామకం



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) – అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా అశ్వారావుపేట పట్టణానికి చెందిన దండాబత్తుల నరేష్ నియామకం కాబడ్డారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా సంబంధిత నియామకపు పత్రాన్ని నరేష్‌కు అందజేశారు. అశ్వారావుపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోరంపల్లి చెన్నారావు దండాబత్తుల నరేష్‌ను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జారె నియామక పత్రాన్ని నరేష్‌కు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ అధిష్ఠానం తనపై నమ్మకంతో అప్పగించిన ఈ నూతన బాధ్యతలకు న్యాయం చేస్తానని, మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ గొప్ప దేశభక్తులు

**– బిజెపి జిల్లా అధ్యక్షులు కే వి రంగాకిరణ్**



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గొప్ప దేశభక్తుడని బిజెపి జిల్లా అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్ అన్నారు. మంగళవారం నేతాజీ జయంతి సందర్భంగా చిన్న బజార్ నేతాజీ వ్యాయామశాలలో, పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో జరిగిన నేతాజీ జయంతి ఉత్సవాల్లో రంగాకిరణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి సామూహికంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం రంగా కిరణ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో ఆయన కీలక భూమిక పోషించారని, ఆజాద్ హింద్ ఫౌజ్ సంస్థను ఏర్పాటు చేసి యువతను స్వాతంత్ర పోరాటంలో పాల్గొనేలా ప్రేరేపణ చేశారని అన్నారు. సాయుధ పోరాటం ద్వారానే ఆంగ్లేయుల ను ఈ దేశము నుండి తరిమి కొట్టవచ్చునని నమ్మి ఆచరణలో పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి రాజేశ్వరరావు , బండ్ల రమేష్, ఇలాపాటి లక్ష్మణ్, గోపాల్,చింతలచెర్వు శ్రీనివాసరావు,గుమలపురం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట తో ప్రపంచంలో హిందువులంతా సంబరాలు

**-జిల్లాలోజాతీయ రహదారుల నిర్మాణానికి వేల కోట్లు కేటాయింపు**

**-జిల్లా అధ్యక్షులుగా గల్లా సత్యనారాయణ నియామకంపై హర్షం**

**-విలేకరుల సమావేశంలోబిజెపి పార్లమెంటు అభ్యర్థి దేవకి వాసుదేవరావు**



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్ ) అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ప్రపంచంలో హిందువులంతా సంబరాలు జరుపుకున్నారని బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి దేవకి వాసుదేవరావు పేర్కొన్నారు. మంగళవారం బీజేపీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు,బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా రెండవ సారి ఎన్నికైన గల్లా సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపారు అయోధ్యలో బాలరాముని ప్రతిష్టను ప్రపంచంలోని భారతీయులు, హిందువులంతా సంబరాలు జరుపుకున్నారని అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట జరిగిన సమయంలో అంతా కంట నీరు పెట్టుకున్నారన్నారు.ఎన్నో ఏళ్ళు కేవలం టెంటులో ఉన్న బాల రాముడు బీజేపీ కృషితో మందిరానికి వెళ్లారని పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మాజీ సీఎం కెసిఆర్ ను భద్రాచలం రాముల కళ్యాణం చేయలేదని విమర్శించేవారని మరి నిన్న జరిగిన అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా కనీసం రాష్ట్రంలో సెలవు కూడా ప్రకటించలేదని విమర్శించారు.జాతీయ రహదారుల నిర్మాణం లో భాగం గా ఖమ్మం నుండి సూర్యాపేట నాలుగు లైన్స్ నిర్మాణం 2,379.24 కోట్లు సుమారు 58.626 కి.మీ పూర్తి చేశారు.ఖమ్మం-దేవర పల్లె సెక్షన్ లో సోమవారం,చింతగూడెం గ్రామాల మీదుగా తల్లంపాడు నుండి రేపల్లె వరకు 2,770.85 కోట్లు 105 కి.మీ కేటాయించడం జరిగిందన్నారు. అమృత్ పథకం ద్వారా ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధి కొరకు 105 కోట్లు విడుదల చేయడం జరిగిందని,ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఖమ్మం జిల్లా కి 5,441 గృహాలు మంజూరి చెయ్యడం జరిగిందని,ఉపాధిహామీ పథకం 2,80,144 పనుల కోసం 1228.43 కోట్ల రూపాయలు విడుదల చేసి పూర్తి చేయడం జరిగిందన్నారు.ప్రధానమంత్రి సౌభాగ్య యోజన ఖమ్మం జిల్లాలో 40,790 గృహాలకు కొత్త విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం జరిగిందని,ఖేలో ఇండియాలి పథకం లో భాగం గా యువతను ప్రోత్సాహించి క్రీడా రంగాలలో ముందుకు తీసుకెళ్ళేవిధం గా నిధులు కేటాయించడం జరిగిందని,విశ్వ కర్మ యోజన ప్రధకం ద్వారా 18 రకాల వృత్తులు అభివృద్ధి కొరకు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు.దేవాలయాలు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం దేవాలయాలకు నిధులు కేటాయిస్తుందని గతంలో ఎన్నికలు వస్తే బీజేపీ కి అయోధ్య రామ మందిరం గుర్తుకు వస్తుంది అనేవారని, ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి బీజేపీ కి ప్రారంభోత్సవం గుర్తుకు వస్తుందా అంటూ విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు.మీ వంటి వాటికి సమాధానం చెప్పడం చెవిటి వాడి చెవులలో శంఖం ఊడినట్లే అవుతుందన్నారు.బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి ఏమి చేసిందని కాంగ్రెస్ వాళ్ళు ప్రశ్నిస్తున్నారని,ఖమ్మం నుండి హైదరాబాద్ కు కేవలం రెండు గంటల్లోనే ప్రయాణిస్తున్నారు కారణం బీజేపీ అని పేర్కొన్నారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ సెంట్రల్ లైటింగ్, రోడ్ లు రాష్ట్ర ప్రభుత్వం వేపించినట్లుగా మాట్లాడుతున్నారని,వాటికి నిధులు కేటాయించింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అని గుర్తించాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి, జిల్లాకు అడిగిన దానికంటే ఎక్కువగా నిధులు ఇచ్చింది, కానీ ఇక్కడ గత ప్రభుత్వం కనీసం నరేంద్ర మోడీ ఫోటో కూడా పెట్టలేదని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చే రేషన్ బియ్యం కరోనా వచ్చిన నాటి నుండి 5 ఏళ్ల వరకు ఉచితంగా పంపిణీ చేస్తుందని,బుగ్గపాడు ఇండస్ట్రియల్ జోన్ కి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 100 కోట్లు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కింద ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్.ఎస్.ఎం. ఈ .కి 10 కోట్లు ఇవ్వడం జరిగిందని,150 ఎకరాల్లో ప్లాటింగ్ చేసిన ఇంతవరకు అక్కడకి తయారీ సంస్థలు ముందుకు రాకపోవడం శోచనీయమన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు దృష్టి పెట్టీ ఇక్కడకు పరిశ్రమలు వచ్చేలా చేస్తే ఈ జిల్లాలో ఉపాధి పెరిగే అవకాశం ఉందని తెలిపారు.ఖమ్మం లో 50 ఏళ్ల క్రితం పెట్టిన ఇండస్ట్రిలిస్ట్, 50 యేళ్లు గడిచిన దాని అభివృద్ధికి ఎటువంటి కృషి చేయలేదని,ఖమ్మం నగరంలో కబ్జాలు బీఆర్ఎస్ నాయకుడు పగడాల నాగరాజు ఉన్నాడో ప్రభుత్వ భూములు ఏ విధంగా కబ్జా చేశాడో వాటిని ప్రభుత్వం ఏ విధంగా లాక్కుంది మనం చూశామని ఆరోపించారు.ఇటువంటి పగడాలు, ముత్యాలు ఖమ్మం నగరంలో అనేకమంది ఖమ్మం నగరంలో కబ్జాలు చేసి దర్జాగా ఉన్నారని,మొన్నటివరకు అదే పార్టీలో ఉన్న కొందరు నాయకులకు పార్టీ కండువా మార్చే వరకు కబ్జాలు కనపడలేదు అని విమర్శించారు.ఇక్కడ మంత్రిగా ఉన్న వ్యక్తి పార్టీ మారడంతో కబ్జాదారులపై చర్యలు తీసుకుంటుంటే ప్రజలు కక్ష్యపూరిత చర్యలుగా భావిస్తున్నారని,ఖమ్మం ఐటీ హబ్ కు గత ప్రభుత్వం ఎన్నో గొప్పలు చెప్పుకుంటూ ప్రారంభించారని,.నేడు ఐటీ హబ్ లో పని చేసే వారి సంఖ్య కేవలం 300 మాత్రమే ఉన్నారని విమర్శించారు. రెండవ ఫేజ్ ఐటీ హబ్ నిర్మిస్తామని గత ప్రభుత్వం గుంతలు తవ్వి వదిలితే అక్కడ నిర్మాణాలు దేవుడెరుగు గుంతల్లోకి నీరు వచ్చి చేరుతోందని, రెండవ ఫేజ్ ఐటీ హబ్ నిర్మాణం కోసం పక్కనే ఉన్న రైతు బజార్ ను కలపాలని చిన్న సన్నకారు రైతులను అక్కడినుండి ఖాళీ చెప్పించారన్నారు.ఐటీ ఇండస్ట్రీనీ అభివృద్ధి చేయాల్సిన అవసరం స్థానిక మంత్రి పై ఉందని తెలిపారు.

## ముందుగా బయలుదేరుదాం.. క్షేమంగా గమ్యం చేరుదాం

**- రోడ్డు భద్రత అందరి బాధ్యత**

**- ఎం.వి.ఐ సంఘం వెంకట పుల్లయ్య**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** ముందుగా బయలుదేరుదాం క్షేమంగా గమ్యం చేరుదాం అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని ఆదేశించారు మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సంగెం వెంకటపుల్లయ్య మంగళవారం సత్తుపల్లి ఆర్.టి.సీ డిపో గ్యారేజ్ లో రవాణా శాఖ, రోడ్డు రవాణా సంస్థ సత్తుపల్లి సంయుక్తంగా ఏర్పాటు చేసిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు (జనవరి 15-ఫిబ్రవరి 14) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రోడ్డుమీద నడిచేటప్పుడు, వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని,ముందుగా బయలుదేరుదాం క్షేమంగా గమ్యం చేరుదాం అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని ఆదేశించారు. సీటు బెల్టు తప్పనిసరిగా ధరించి వాహనాలు నడపాలని ఆయన కోరారు. సెల్ ఫోన్ డ్రైవింగ్ మానాలని, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపకూడదని కోరారు. ప్రమాదం ఏ రూపంలోనైనా సంభవించే అవకాశం ఉన్నందున అప్రమత్తతో వాహనాలు నడుపుతూ ప్రమాదాల భారి నుండి కాపాడుకోవాలని కోరారు. డ్రైవర్లు అనునిత్యం అప్రమత్తతో ఉంటూ , జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని తెలిపారు. అనంతరం డిపోలో మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సాహితీ, టి%×% 2 వి.డి. రెడ్డి, కాంతారావు, ఏ డి సీలు జే .వెంకటయ్య, తిరుపతయ్య, కుద్దూస్, డ్రైవర్లు, గ్యారేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆత్కూరు అభివృద్ధికై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం

గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్లెపోగు సత్యానందం, మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుదారా బాలరాజు.

మధిర :సూర్య (మేజర్ న్యూస్) మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం మధిర మండల పరిధిలోని ఆత్కూరు గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్లెపోగు సత్యానందం అధ్యక్షతన క్లస్టర్ ఇంచార్జుమండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దారా బాలరాజు మాట్లాడుతూ ఆత్కూరు గ్రామ అభివృద్ధి ప్రణాళికల గురించి చర్చించి గ్రామ పెద్దల ద్వారా ఆత్కూరు గ్రామ అభివృద్ధికై పలు సూచనలు సలహాలు తీసుకొన్నారు. ఇచ్చిన సలహాలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి గ్రామ అభివృద్ధికి బాటలు వేయడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో వెలగపూడి వెంకటేశ్వర్లు, మీనుగు వెంకటేశ్వర్లు, అంకె వెంకటేశ్వర్లు, అబ్బూరి పెరుమాళుయ, మీనుగు చైతన్య, వెలగపూడి నాగమల్లేశ్వరరావు, ఉయ్యాల ఫ్రాన్సిస్ కంభంపాటి రవికుమార్, ఖమ్మం పాటి వీరయ్య, బిక్కి రవి,బిక్కీ ప్రభాకర్ రావు, కంభంపాటి నాగయ్య అంకె వేలాద్రి అంకె నాగ శ్రీనివాసరావు భైరవ బొట్ల వెంకట రామ నరసయ్య, పిక్కిలి పుల్లయ్య, కంచ పోగు లాజరు, ఏసుపాదం పల్లె పోగు బుల్లయ్య మీనుగు నాగయ్య బోల్లెపోగు కిషోర్,పెగళ్లపాటు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి : ఎం ఎల్ ఎ.

**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:**



విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వైరా ఎం.ఎల్.ఎ రాందాస్ నాయక్ కోరారు. మంగళవారం ఏన్కూర్ హైస్కూల్లో స్పెల్ విజార్డ్ ఇంగ్లీష్ స్కూల్ లెవెల్ కాంపిటేషనను ఎం.ఎల్.ఎ రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఎ మాట్లాడుతూ ఇంగ్లీష్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. క్రమశిక్షణతో చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆయన కోరారు. అనంతరం ఎం ఎల్ ఎ ను ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సైదయ్య, సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వేముల కృష్ణ ప్రసాద్, స్వర్ణ నరేందర్, మేడ ధర్మారావు, మహిళా నాయకురాలు కొప్పుల ప్రభావతి రెడ్డి, సక్రు నాయక్, మైసారావు, చందమామ నరసింహారావు,మాదినేని లెనిన్,బాబూలాల్,హరిలాల్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



జనవరి 23 తెలుగుదేశంపార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ శ్రీ నారా లోకేష్ బాబు 41 వ పుట్టినరోజు సందర్భంగా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కేతినేని హరిష్ చంద్ర ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ నాయకుడు పాదయాత్ర చేస్తూ పార్టీని బలోపేతానికి కృషి చేస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా నిత్యం శ్రమిస్తున్న నారా లోకేష్ బాబు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మళ్లీమళ్లీ జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు మందపల్లి రజిని, రాష్ట్ర మహిళా నాయకురాలు కోనేరు రాణి, టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి భాస్కరరావు, పద్మనాబుల నారాయణరావు, కూచిపూడి జై, కన్నీటి పృథ్వి, నాగండ్ల లక్ష్మణ్, చింతనిప్పు నాగేశ్వరరావు, రామానుజం, పొదిల భూపతి, బోయిన వెంకన్న, అనంతరామయ్య, తదితరులు పాల్గొన్నారు

## అయోధ్య రాముని దర్శించుకున్న నంబూరి కుటుంబ సభ్యులు





వైరాసూర్యమేజర్ న్యూస్: ప్రపంచంలోనే ప్రఖ్యాతగాంచిన అయోధ్యపూరి రాముని ప్రాణ ప్రతిష్టకు హాజరై ఆ స్వామివారిని దర్శించుకోవడంతో మా జన్మ సుకృతమైనదని నంబూరు కుటుంబ సభ్యులు తెలిపారు. గత వారం రోజులు నుండి అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్టకు వైరా నుండి నంబూరు కుటుంబ సభ్యులు కుటుంబసమేతంగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మార్గమధ్యలో ఉన్న పలు ప్రముఖ దేవాలయాలను సైతం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అయోధ్యపురికి చేరుకొని అక్కడ అంకురార్పరమైన అయోధ్య రామునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయోధ్య శ్రీరాముని జన్మభూమి అని, ప్రపంచంలో న్యాయస్థానానికి సాక్ష్యాలను చూపించి రామయ్యకు రామమందిరం నిర్మించుకోవడానికి ముఖ్యకారకు డైన రూపకర్త శ్రీ శ్రీ రామభద్ర చార్యుల వారిని దర్శించుకుని, ప్రపంచానికి వైష్ణవ సాంప్రదాయానికి ఆది గురువైన ఆయనకు శ్రీశ్రీ రామానుజస్వామి విగ్రహాన్ని అందించారు. ఇంతటి మహోన్నతవరం కలగటంతో తమ జన్మ ధన్యమైందన్నారు. దేశవ్యాప్తంగా అయోధ్య రాముని దర్శించుకునేందుకు కోట్లాదిగా భక్తులు వచ్చారని, తమకు ఇంతటి ధన్యత దక్కటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నంబూరు కుటుంబ సభ్యులు నంబూరు రామలింగేశ్వరరావు, నంబూరు శ్రీనివాసరావు, నంబూరు వెంకటేశ్వరరావు, నంబూరు ఓంకార్ కార్తీక్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం చెగువేర - చలమాల

**-మార్క్సిస్ట్ పార్టీ కేలండర్ ను ఆవిష్కరించిన కామ్రేడ్లు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..**




పెనుబల్లి మండల పరిధిలోని వి.ఎమ్.బంజర్ గ్రామంలో మంగళవారం చలమాల సూర్యనారాయణ భవన్(సిపిఎం పార్టీ మండల కార్యాలయం)లో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన సిపిఎం మండల నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు పాల్గొని మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ విముక్తి కోసం, భూమికోసం, భుక్తి కోసం తెలంగాణ ఉద్యమం నిర్మించి పోరు చేసిన మహోన్నత వ్యక్తి దక్షిణ భారత కమ్యునిస్ట్ ఉద్యమ నిర్మాత అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య లీలావతి దంపతులని వారిని మరువలేమని అన్నారు. వేల ఎకరాల భూములు దున్నే వారికే పంచిన ఘనత దక్కుతుందన్నారు. ప్రపంచ కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత లలో ఒకరైన చేగువేర నేటి యువతకు ఆదర్శం అన్నారు. అట్టి మహనీయుల చిత్రాలతో ముద్రించిన 2024 నూతన సంవత్సరం కేలండర్ లను అవిష్కరించడం చాలా సంతోష దాయకంగా ఉందని అన్నారు. అనంతరం కేలండర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నల్లమల అరుణ్ ప్రతాప్, టీ.రాజేశ్వరరావు, చలమాల నరసింహారావు, కంటే సత్యం, ఎం.నాగమణి, గుడిమెట్ల బాబు, పి.రాజారావు, టీ.చిరంజీవి, కోతిని కొర్రయ్య, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ను కలిసిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు



**ఖమ్మం సూర్యప్రతినిధి**

జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ భారత దేశంలోనే అతి చిన్న వయసులో పెద్దల సభ తెలంగాణ శాసన మండలి సభ్యుడిగా ఎన్నికైన బల్మూర్ వెంకట నర్సింగరావు ను మంగళవారం హైదరాబాదులోని ఆయన స్వగ్రామంలో కలిసి శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా గత దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి వారు చేపట్టిన పోరాటాలు తద్వారా అనాటి ప్రభుత్వం పెట్టిన కేసులు తదితర విషయాలు నెమరు వేసుకున్నారు. పార్టీ ఇచ్చిన ఈ అవకాశం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువతకు మంచి మెసేజ్ వెళ్లిందన్నారు ఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ అధ్యక్షులు కొండూరి హృదయ్ కిరణ్, మధిర అసెంబ్లీ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి, మాజీ ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఇంఛార్జి అర్జున్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ జన్మదినం సందర్భంగా జల ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

జనవరి 23 ఖమ్మం నగ రం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి మాజీ మంత్రివర్యు లు ఎమ్మెల్సీ నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఖమ్మం నగరంలోని జల ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి స్వీట్లు పంచి పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు, ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో కూరపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువ గళం పాదయాత్ర ద్వారా తెలుగుజాతి ప్రజల గుండెల్లో స్థానం పొందారని తెలుగుదేశం పార్టీకి లోకేష్ బాబు నిజమైన వారసుడని రాబోయే రోజుల్లో ఆయన ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు ఈ వేడుకలలో ఖమ్మం నగర అధ్యక్షులు వడ్డె%శి% విజయ్, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య, రాష్ట్ర కార్యదర్శి నాగండ్ల మురళి, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు సానబోయిన శ్రీనివాస్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శులు ప్యారిస్ వెంకన్న, గుండ పిన్ని నాగేశ్వరావు, రాష్ట్ర మహిళా నాయకురాలు మేకల సత్యవతి, నల్లమల రంజిత్, మాధవ శెట్టి హరి, కర్నాటి సీతారాములు, గుళ్ల రమణ, మేడా శ్రీనివాస్, సౌలం లావణ్య, కృష్ణమాచారి, ఝాన్సీ, జగదీష్, డివిఎస్ నారాయణ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## పాము కాటుకు గురైన ప్రసన్నకు మెరుగైన వైద్యం అందించాలి

**- డివైఎఫ్ఐ డిమాండ్**

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

వైరా నియోజకవర్గ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశా లలో పాముకాటు గురైన ఇంటర్ విద్యార్థిని కొంగల ప్రసన్న కు మెరుగైన వైద్యం అందించాలని డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ముందు నిరసన చేపట్టారు ఈ సందర్భంగా కళాశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కళాశాలలో పేరుకుపోయిన చెత్తాచెదారంతో ఉన్న చెట్లను తొలగించాలని కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ డిమాండ్ చేశారు ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ వైరా సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫల మయ్యారని విమర్శించారు కళాశాలలో విపరీతంగా చెట్లు గడ్డి పెరిగి పాములు విష సర్పాలు తిరుగుతున్నాయని దీని వలన వి ద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు స్కూలు కళాశాల పర్యవేక్షణలో జిల్లాస్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారని జిల్లా అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అనంతరం స్కూలు పరిసర ప్రాంతాలను పరిశీలించారు.

## రాజారాంపేట సొసైటీ చైర్మన్ శ్రీను మృతి

**-డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్ తో పాటు పలువురు నివాళులు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని రాజారాంపేట (చెరువు మాధారం) ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ పగిడిపత్తి శ్రీనివాస్ (44) మంగళవారం మృతి చెందాడు. ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో భాదపడుతూ హైదరాబాద్ లో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతూ హస్పిటల్ లో మృతి చెందాడు. మృతుడు కు భార్య,కుమార్తె, కుమారుడు ఉన్నారు. సొసైటీ పరిధిలోని మంగాపురంతండా, రాజారాంపేట, చెరువుమాధారం గ్రామాల రైతుల అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. సంఘం బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశారు. ఆయన మృతదేహం ను డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం,సీఈవో రెహమాన్,డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు,డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు,తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. ఆశనయనాల మధ్య అంత్యక్రి యలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి,గ్రామ సర్పంచ్ ఈవూరి సుజాత,ఎంపీటీసీ కనుమ ర్లపూడి పుష్పలత, మాజీ సొసైటీ అధ్యక్షులు ఈఊరి శ్రీనివాస్ రెడ్డి,భక్త రామదాస్ సర్వీస్ సొసైటీ ప్రతినిధి తెల్లగొర్ల లింగస్వామి, నాగవెల్లి తిరుమలరెడ్డి,అమరగాని ఎల్లయ్య,ఎడవల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన పశు వైద్య శిబిరం

**నేలకొండపల్లి సూర్య మేజర్**



మండలం లోని బోదులబండ గ్రామ ంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ,పశు సంవర్ధక శాఖ వారి సౌజ న్యంతో బోదులబండ లో గోపాల మిత్ర పశు వైద్య శిబిరం ను నిర్వహించారు. పశువులకు టీకాలు, లేగదూడలకు నట్టల నివారణ మందు పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్.బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. .రైతులకు పశు వైద్య సేవలు మరింత చేరువలో అందించేందుకు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారని అన్నారు. గోపాలమిత్ర ల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ వైద్యాధికారులకు పలు సూచనలు.సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్.టి.సంజయ్ రెడ్డి, ఖమ్మం రూరల్ వైద్యాధికారి డాక్టర్.అనంతు హరీష్, సర్పంచ్ అనిత ఎంపీటీసీ కటికోల సుధాకర్ రైతులు గద్దం నాగేంద్రరావు, వెంకట నరసయ్య ఆనంద్ శ్రీనివాసరావు ఫకీరయ్య గోపాల మిత్రులు తాజ్ పాషా,నాగరాజు పాండురంగయ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల చొరవతో కెసిఆర్ కాలనీలో సి.సి. రోడ్లకు మహర్దశ

**రఘునాధపాలెం సూర్య మేజర్ న్యూస్**



జనవరి 23 రఘునాధ పాలెం మండలం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ప్రజ ల్లో ఎంతో ఉత్సాహాన్ని ఆనందాన్ని స్వేచ్ఛ వచ్చినట్లు అనిపిస్తోంది. ఎన్నికల ముందు కెసిఆర్ కాలనీ, గ్రీన్ కాలనీలకు రోడ్ల సమస్య ఉందని పదేపదే చెప్పడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే రోడ్ల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పడం వ్యవసాయ చేనేత.శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సూచనతో ఎంజిఎన్ఆం ఇజిఎస్ నిధులతో రోడ్డు వేయాలని సూచించినట్టు తెలుస్తుంది. గ్రీన్ కాలనీ, కెసిఆర్ కాలనీలలో రోడ్లు ఎన్ని మీటర్ల వెయ్యాలి పొడవు వెడల్పు ఎంతెంత ఉన్నాయని ప్రాథమిక నివేదిక కోసం రోడ్లను కొలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మందా బుచ్చిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపూడి రామారావు, తాతా రఘురాం, రెంటల ప్రసాద్, ఎస్ కే. హుసేన్, ఎస్ కే. అక్బర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సమాజంలో యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండాలి..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జనవరి 23) సమా జంలోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సమాజంలో మంచి గుర్తింపును తీసుకొచ్చుకోవాలని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ హలావత్ ఇందిరాజ్యోతి అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వం అందజేసిన క్రీడా సామాగ్రితో పాటు టీషర్టను యువకులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. యువకులు క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత సరైన దారిలో నడిచేలా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని, వారు ఏం పనులు చేస్తున్నారో ఒకంట కనిపెడుతూ ఉండాలని సూచించారు. ఖాళీగా తిరగటం వల్ల వారి ఆలోచనలు చెడు వ్యసనాలపై పడే అవకాశాలు ఉంటాయని అటువంటి సమయంలో బాధ్యతను పెంచే ఆలోచనలపై దృష్టి మరల్చేలా చేయాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సీమశ్రీ, వార్డు సభ్యుడా గుగులోత్ రవి,కోఆప్షన్ సురభి నర్సింహారావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటున్న ఆర్.సి.ఓను సస్పెండ్ చేయాలి

-వైరా గురుకులంలో పాము కాటుకు గురైన విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలి.

-డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కోట ప్రేమ్ కుమార్,

-ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత డిమాండ్.

వైరాసూర్యమేజర్ న్యూస్:-



ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వ ఆధ్వర్యంలో వైరా సోషల్ వెల్ఫేర్ గురుకులం ముందు ధర్నా.-ఆర్.సి.ఓ పర్యవేక్షణ లేక అడవిని తలపిస్తున్న వైరా టియస్ డబ్ల్యూఆర్ఎస్ గురుకుల విద్యాలయం. వైరాటి.ఎస్.డబ్ల్యు.ఆర్.యస్ గురుకుల విద్యాలయంను ఆర్.సి.ఓ పర్యవేక్షణ చేయకుండా, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటున్న ఫలితంగా అడవిని తలపిస్తుందని, వెంటనే సోషల్ వెల్ఫేర్ గురుకుల రీజనల్ కో- ఆర్డినేటర్ (ఆర్.సి.ఓ)ను సస్పెండ్ చేయాలని, పాము కాటుకు గురైన విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కోట ప్రేమ్ కుమార్, ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో వైరా టియస్ డబ్ల్యూఆర్ఎస్ గురుకుల విద్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. విద్యాలయంలో పర్యటించి విద్యార్థినిలు, ప్రిన్సిపల్, సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకులంలో చెట్లు, పిచ్చి మొక్కలు, వయ్యారి భామ మొక్కలు విపరీతంగా పెరిగాయని, చెత్త, చెదారం పేరుకుపోయి ఉందని, ఫలితంగా విష పాములు, పురుగులు, తేళ్ళు సంచరిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఆర్.సి.ఓ ప్రత్యూష కనీసం ఆ గురుకులంను ఇంతవరకు సందర్శించలేదని, సందర్శించినట్లు విజిటర్స్ రిజిస్టర్ లో సంతకాలు చూపించమని అడిగితే సిబ్బంది ఎవరూ స్పందించడం లేదని వారు తెలిపారు. నెలకి ఒకసారి గురుకుల హాస్టల్స్ ను సందర్శించాలని నిబంధనలు ఉన్న ఆర్.సి.ఓ మాత్రం ఏదో ఒక కార్యక్రమానికి అతిథిగా హాజరై వెళ్ళిపోతున్నారని, విద్యార్థినీలతో మాట్లాడకుండా, సమస్యలు తెలుసుకోకుండా హడావుడిగా వెళ్ళిపోతున్నారని అన్నారు. ఫలితంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న సోషల్ వెల్ఫేర్ గురుకులాలు అన్ని సమస్యలకూ నిలయాలుగా మారాయని, గతంలో వివిధ కారణాలతో కుడా విద్యార్థులు చనిపోయారని అన్నారు. వైరా టి.యస్.డబ్ల్యు.ఆర్.యస్ గురుకుల విద్యాలయంలో ఆర్.సి.ఓ పర్యవేక్షణ చేయకుండా, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటున్న ఫలితంగా అడవిని తలపిస్తుందని వెంటనే జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులు స్పందించి సోషల్ వెల్ఫేర్ గురుకుల రీజనల్ కో- ఆర్డినేటర్ (ఆర్.సి.ఓ) ను సస్పెండ్ చేయాలని, పాము కాటుకు గురైన విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్ లో ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా పట్టణ నాయకురాలు భూక్యా విజయభాయ్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు చిత్తారుమురళి, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ పట్టణ నాయకులు విక్రంత్, వెంకటేష్, సాయి, కమల్, మనోహర్, రాహుల్ పాల్గొన్నారు..

# రాజారాంపేట పీఏసీఎస్ ఛైర్మన్ ఇక లేరు

-పగిడిపత్తి శ్రీనివాస్ పార్థివదేహానికి నివాళులర్పించిన

-మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



మండల పరిధిలోని చెరువు మాదారం గ్రామం (రాజారాంపేట) సొసైటీ చైర్మన్ పగిడిపత్తి శ్రీనివాస్ మరణించిన విషయం తెలుసుకొన్ని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి వారి స్వగ్రామం చెర్వుమాధారం చేరుకొని శ్రీనివాస్ పార్థివదేహానికి పూలువేసి,నివాళులర్పించి,ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి అంతిమయాత్రలో పాల్గొన్నారు. అంతిమయాత్రలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య,బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, మంగాపురం తండా సర్పంచ్ సుధాకర్, పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఖమ్మంకు ఎంపీ నామ నాగేశ్వరరావు రాక

## – రేవు భద్రాద్రి జిల్లా దిశ కమిటీ సమావేశంలో పాల్గొననున్న ఎంపీ నామ

ఖమ్మం, జనవరి 23 : సూర్య మేజర్ న్యూస్



బి.ఆర్.ఎస్ లోక్ సభాపక్ష నాయకులు , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృ తంగా పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీ క్యాంప్ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది.ఈ సందర్భంగా ఉదయం 9 గంటల నుంచి ఖమ్మం జూబ్లీపురలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ,నాయకులకు అందుబాటులో ఉంటారు.

రేవు జరిగే భద్రాద్రి జిల్లా దిశ కమిటీ సమావేశానికి ఎంపీ నామ గురువారం జరిగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ కమిటీ సమావేశంలో కమిటీ చైర్మన్ మాలోత్ కవిత తో కలిసి కమిటీ వైస్ చైర్మన్ అయిన ఎంపీ నామ నాగేశ్వరరావు కూడా పాల్గొని, వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు తీరుపై శాఖల వారీగా సమీక్షిస్తారు. ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి నామినేటెడ్ సభ్యులు, ఎంపీపీ లు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఆయా శాఖలకు సంబంధించిన సమగ్ర వివరాలతో సకాలంలో సమావేశానికి హాజరు కావాలని ఎంపీ నామ నాగేశ్వరరావు కోరారు.

# సీపీఎం సీనియర్ నాయకులు నర్సయ్య మృతి

-మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన పలువురు నాయకులు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

సీపీఎం సీనియర్ మండల నాయకులు తిగుళ్ల నర్సయ్య (60) మంగళవారం మృతి చెందారు.ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ హస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. మృతుడు సీపీఎం పార్టీలో చురుకైన నాయకుడు గా పేరు పొందారు.పార్టీ చేపట్టిన పలు పోరాటాలలో పాల్గొన్నారు.మృతదేహం పై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు.మృతుడుకు భార్య,కుమారుడు ఉన్నారు.ఆయన మృతదేహంను సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ,ఎంపీటీసీ రేగూరి వాసవి,వివిధ పార్టీల నాయకులు,కె.వి.రెడ్డి, పగిడికత్తుల నాగేశ్వరరావు, బోయినపల్లి వీరయ్య, మేకల వెంకటేశ్వర్లు, కొండల్,మేకల అర్జున్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, పరికి మాధవి,మేకల పేరయ్య,వివిధ ఉద్యోగులు. ఫీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ...



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..

గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో తనికెళ్ల,అమ్మపాలెం, రాజ్యతండా, చిన్నగోపతి ప్రభుత్వపాఠశాల విద్యార్థులకు దుప్పట్లు,సబ్బులు ఇతర వస్తువులను అందించారు.

సొసైటీ సభ్యులు మంగళవారం నిర్వహించిన ఈ దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు చిలుకూరు. నాగేంద్రమ్మ, ఎంపిటిసి సభ్యులు ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సేవాలాల్ ఆలయానికి టైల్స్ వితరణ..



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..

మండలంలోని అమ్మపాలెం గ్రామంలోని కనకదుర్గమ్మ, సేవాలాల్ ఆలయ నిర్మాణంలో భాగంగా టి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కిలారు.కిరణ్ టైల్స్ ను వితరణగా అందించారు.అట్టి ఆలయాల నిర్మాణాలను మంగళవారం ఆయన పరిశీలించి టైల్స్ కోసం ఎంత ఖర్చువైన తను ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తానని ఆలయకమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు.పరిశీలించిన వారిలో కోసూరి.వెంకట లాల్,ఆలయచైర్మన్ తేజావత్.మోతియ,సైదులు,భక్తులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో భాధ్యతగా విధులు నిర్వహించాలి

**– ప్రతి ఒక్కరికీ పోలీసు శాఖలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది**
**–జిల్లా ఏఆర్ సిబ్బంది మొబలైజేషన్ కార్యక్రమం ప్రారంభం**
**– పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**





కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)– భద్రరి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని హేమచంద్రాపురంలో గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జిల్లా ఏఆర్ సిబ్బందికి మొబైలైజేషన్ పరేడ్ కార్యక్రమం మంగళవారం ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ముందుగా జిల్లా సాయుధ బలగాల చేత గౌరవ వందనం స్వీకరించారు. 05 ప్లాటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పెరేడ్ నకు ప్లాటూన్ కమాండర్ గా ఆర్ఐ రవి వ్యవహారించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ మానసికంగా,శారీరకంగా దృఢత్వం కలిగి ఉన్నప్పుడే బాధ్యతాయతమైన విధులను క్రమశిక్షణతో నిర్వర్తించగలుగుతామన్నారు. 15 రోజుల పాటు జరిగే ఈ మొబలైజేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుంటూ పోలీసు శాఖలో కాలానుగుణంగా అనుసరిస్తున్న శిక్షణను పొందాలని సూచించారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ అనేది చాలా కీలకమని అందుకు అనుగుణంగా అందరూ భాధ్యతగా పనిచేయాలని కోరారు. రిఫ్రెష్ కోర్స్ లాంటి మొబలైజేషన్ ఆర్మడ్ రిజర్వ్ సిబ్బందికి చాలా కీలకమన్నారు. శిక్షణా కాలంలో నేర్చుకున్న అంశాలను మర్చిపోకుండా ఉండటంతో పాటు శారీరకంగా దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని తెలిపారు. పదిహేను రోజుల పాటు ఉత్సాహంగా పాల్గొని గతంలో శిక్షణ పొందిన మెళుకువలను నివృత్తి చేసుకుంటూ ఇండోర్,ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్ లో ఉత్తమ ప్రతిభ చూపాలన్నారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు. ఈ శిక్షణాకాలంలో ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని అందులో భాగంగానే సెర్మోనియల్ పరేడ్ లో అద్భుతంగా ప్రదర్శించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు,అడ్మిన్ ఆర్ఐ రవి,ఎంటిఓ సుధాకర్,హెూంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు



# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం..




అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్) – మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల పరిషత్ అధ్యక్షురాలు సున్నం లలిత అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. పలు శాఖలకు సంబంధించిన అధికారులు ప్రగతి నివేదికన చదివి వినిపించారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు గైర్హాజర్ అయ్యి క్రింది స్థాయి ఉద్యోగులు హాజరవటం గమనార్హం. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మామిళ్ళపల్లి రామారావు, ఎంపీటీసీలు అయిలూరి కృష్ణారెడ్డి, బోగ్గం మహాలక్ష్మి, కాక సీత, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ బూడెన్, ఎంపీడీవో అన్నపూర్ణ, సూపరెండెంట్ శ్రీనివాసాచార్యులు, సర్పంచులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పై దాడి నిరసిస్తూ ఇల్లందులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా..



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – అస్సాంలో రాహుల్ గాంధీ పై బిజెపి గుండాలు జరిపిన దాడిని నిరసిస్తూ ఇల్లందు పట్టణంలో మంగళవారం పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాలతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి బుగ్గ వాగు వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. సోమవారం అస్సాం రాష్ట్రంలో రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయి అభియాన్ యాత్రలో భాగంగా స్థానికంగా ఉన్నటువంటి ఆలయంలోకి వెళ్లే సందర్భంలో అక్కడ ఉన్నటువంటి బిజెపి గుండాలు రాహుల్ గాంధీ పై దాడికి యత్నించారని ఈ దాడిని ఖండిస్తూ నిరసిస్తూ ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ రాహుల్ గాంధీ పై బిజెపి కుట్రపూరితమైన దాడికి పాల్పడ్డారన్నారు. రాముడు బిజెపి పార్టీకి మాత్రమే దేవుడని మిగతా పార్టీలకి దేవుడు కాదన్న రీతిలో మోడీ ఆయన ప్రభుత్వం వ్యవహరించిన శైలి ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ నిర్వహించే ఈ యాత్ర ద్వారా రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని భయపడి అక్కడ ఉన్నటువంటి బిజెపి గుండాలతో యాత్రను స్తంభింపజేయడం, రాహుల్ గాంధీ పై దాడికి యత్నించడం తీవ్ర పరిణామాలకు దారితీస్తుందన్నారు. రానున్న రోజుల్లో బిజెపి లాంటి మతతత్వ పార్టీని ఓడించి అన్ని వర్గాల ప్రజలను ఆదరించే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే కోరం కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ దొడ్డ డానియల్, మండల అధ్యక్షులు పులి సైదులు, మున్సిపల్ చైర్మన్ దమ్మాలాపాటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ఏదలపల్లి అనసూయ, కౌన్సిలర్లు అంకెపాక నవీన్, వారా రవి, పత్తి స్వప్న, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి హరికృష్ణ,పట్టణ ప్రధాన కార్యదర్శి జాఫర్, పట్టణ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి,ఎల్ కృష్ణ, ఈసం నరసింహారావు, మండల రాము, కాకాటి భార్గవ్, బోల్లసూర్యం, చల్ల శ్రీను, జానీ,లింగంపల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సుమిత్ కోరి,పట్టణ మహిళా అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, మేదరి నిర్మల, పెంచలమ్మ, గోచికొండ శ్రీదేవి, వరలక్ష్మి, కమల్,సలీం తదితరులు పాల్గొన్నారు.

# భారత స్వాతంత్ర సమరవీరులలో అగ్ర గన్యుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్



**– శాసనసభ్యులు కోరం కనకయ్య.**



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్న్యూస్) – భారత స్వాతంత్ర్య సమరవీరులలో అగ్రగన్యుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద వ్యాపారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావ్, ఇల్లందు పట్టణ సీఐ టీ. కరుణాకర్, ప్రముఖ కూరగాయల వ్యాపారి రాష్ట్ర టీపీసీసీ మాజీ కమిటీ సభ్యులు ఎస్కే జానీ, పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,దొడ్డ డేనియల్, పులి సైదులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సమరవీరులలో అగ్రగణ్యుడ ని అలుపెరుగని పోరాటంతో ఓటమి ఎరుగని వ్యక్తిత్వంతో, మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ఆయన కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత కథని నేటి యువత చదవాలని, సుభాష్ చంద్ర బోస్ ధైర్య సాహసాలకు బ్రిటీష్ ప్రభుత్వం గడగడలాడిందని ఆయన అన్నారు. అలాంటి నేతను స్మరించుకోవడం నేడు మనందరిబాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, సదానందం, బంకు శీను , లింగంపల్లి శ్రీను, మున్సిపల్ కౌన్సిలర్లు పత్తి స్వప్న, అంకెపాక నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీ మహిళలను రిజిస్ట్రేషన్ చేయాలి

**-వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి**

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**






కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)- ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీ మహిళలను రిజిస్ట్రేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల వైద్యాధి కారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సామాజిక ఆరోగ్య వైద్యాది కారులతో గర్భిణీలు నమోదు, అనీమియా, మాతా శిశు మరణాలు, వ్యాధి నిరోదక టీకాలు, టిబి వ్యాధి నియంత్రణ చర్యలు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని చెప్పారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో బయో మెట్రిక్ హాజరు నమోదు చేయాలని చెప్పారు. రిజిస్ట్రేషన్లు తక్కువగా జరుగుతున్నాయంటే అందుకు.పర్యవేక్షణ కొరవడిందని, తక్కువ నమోదులు, ప్రసవాలు జరిగిన ఆరోగ్య కేంద్రాలపై ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలని, క్షేత్రస్థాయిలో సమీక్షలు చేయాలని చెప్పారు. ప్రసవాలకు ప్రైవేట్ ఆసుపత్రిలకు వెళ్లకుండా ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే విధానంగా సేవలు అందించాలని,ప్రభుత్వ, ప్రయివేటు, పారిశ్రామిక ఆసుపత్రుల్లో జరిగిన ప్రసవాలపై నివేధికలు అందచేయాలని చెప్పారు. శస్త్ర చికిత్సలు చేసిన కేస్ షీట్ తో నివేదికలు పంపాలని చెప్పారు. సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. గర్భందాల్చిన నాటి నుండే నిరంతర పరీక్షలు చేయడం వల్ల రక్త హీనత బారినుండి కాపాడేందుకు అవకాశం ఉన్నట్లు చెప్పారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షయ లక్షణాలున్న వ్యక్తుల కు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు.అందించాలని, నమూనా పరీక్షలు కొరకు టి హబ్ కు సాంపిల్స్ పంపాలని చెప్పారు. జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె.వి.ఎల్. శిరీష, డిప్యూటి డియంహెచ్ఓలు కొత్తగూడెం డాక్టర్. సుకృత, భద్రాచలం డాక్టర్ . రాజ్ కుమార్, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు , సూపర్డెంట్ కుమారస్వామి, యం సి హెచ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య, ఇమ్యూన్జేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బాలాజీ, మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ స్పందన , టీబి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు, ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధువరన్, పి.హెచ్ సి వైద్యాధికారులు, సిహెచ్సి సూపరింటెంట్లు ,తెలంగాణ వైద్య విధాన పరిషత్ సూపరింటెండెంట్ లు, డిప్యూటీ డెమోలు ఫయాజ్ మోహియుద్దిన్ ,నాగలక్ష్మి, డి పి హెచ్ ఎన్ ఓ అన్నా మేరి, సిహెచ్ఓ నాగభూషణం, హెల్త్ ఎడ్యుకేటర్ బేబీ, డి పి యు దుర్గ ,రెహమాన్, భాను చందర్, ఎమ్ఎల్ హెచ్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## శైలజ సేవలు ఆదర్శం అమోఘం

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- టేకులపల్లి మండలం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల బొమ్మనపల్లి లో పిఆర్టియు టేకులపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు జి. మోతిలాల్ అధ్యక్షతన ఉపాధ్యాయురాలు స్వర్గీయ ఎ. శైలజ సంస్మరణ సభ మంగళవారం నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వేంకటేశ్వర చారి , మండల విద్యాశాఖ అధికారి టి.రాంసింగ్ మాట్లాడారు . శైలజ క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తూ సాటి ఉపాధ్యాయులందరి మదిలో ఆదర్శ ఉపాధ్యాయురాలిగా చిరకాలం నిలిచిపోతారని, ఆమె సేవలు అమోఘం, ఆదర్శం అన్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వేంకటేశ్వరరావు , బానోత్. రవి లు శైలజ మరణం సంఘానికి, పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తీరని లోటని, శైలజ కేవలం విద్యా బోధనకే పరిమితం కాకుండా సంఘ పరంగా, స్వచ్ఛంద సంస్థల ద్వారా , ఇతర అనేక రకాల కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు, సమాజానికి ఎన్నో రకాల సేవలు అందించారన్నారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు,రాజకీయ ప్రతినిధులు, సహోపాధ్యాయులు , విద్యార్థులు వారి యొక్క అనుభవాల ద్వారా ఆమె సేవలను అనుభవాల ద్వారా వ్యక్తపరిచారు. అనంతరం స్వర్గీయ ఏ శైలజ జ్ఞాపకార్థం భర్త అబ్రహం పాఠశాలలో రెండు సిమెంట్ బల్లాలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. మోతిలాల్ ,టి సర్కార్ ,శైలజ కుటుంబ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.మంగీలాల్ , జిల్లా ఉపాధ్యక్షులు టి. రవీందర్ , రాష్ట్ర మహిళా కార్యదర్శి బి.ఎం.విజయనిర్మల , రాష్ట్ర నాయకులుపి. శ్రీనివాస్ రావు ,పి. నర్సయ్య , జిల్లా కార్యదర్శి కె.ప్రసాద్,బి. బాలు , ఇల్లందు మండల అధ్యక్షులు డి.రమేష్ , రాజేష్ ఖన్నా,ఏటిఎఫ్ .రాష్ట్ర అధ్యక్షులు ఎం. శ్రీనివాసరావు ,జి. హరిలాల్ ,వి.హతిరాం ,సమ్మయ్య, వరలక్ష్మి , ఇతర ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు , విద్యార్థులు పాల్గొన్నారు.



## హెచ్ఐవి ఎయిడ్స్ పై కళాజాత ద్వారా విస్తృత ప్రచారం



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) - మండలంలోని జానంపేట ఈ.బయ్యారం క్రాస్ రోడ్ లో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ వారి పర్యవేక్షణలో పోలూరి రాము జానపద కళాబృందం హెచ్ఐవి ఎయిడ్స్ పై పల్లె సుద్దల కళారూపాల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి ఎలా వస్తుంది రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన సుఖవ్యాధుల గురించి నిరోధ విశిష్టత ఏఆర్టీ మందుల ప్రాముఖ్యత వివరించారు. రక్తదానం గురించి మొదలుకొని అన్ని అంశాల పైన పల్లె శుద్ధుల కళారూపాల ద్వారా కళాకారులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాడ్ తెరిసా మహిళా స్వచ్ఛంద సంస్థ పిఎం సాగర్ రెడ్డి, ఓ ఆర్ డబ్ల్యు ఫైర్ ఎడ్యుకేటర్స్, సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యా నాయక్, మలేరియా క్లస్టర్ ఆఫీసర్ లు, కళాకారులు పోలూరి రాము, ఆర్ఎం పుల సతీష్, గుడిపల్లి పుల్లారావు, కొచ్చర్ల గురవయ్య, లలిత, తదితర కళాకారులు పాల్గొన్నారు.

## బొమ్మెర రామ్మూర్తి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి- జట్టంగి వెంకన్న

ఇల్లందుటౌన్, సూర్య (మేజర్న్యూస్) - గుండాల మండలంలోని సాయన పల్లి గ్రామపంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న బొమ్మెర రామ్మూర్తి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జఠంగి వెంకన్న, ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి తొగర సామెల్ మంగళవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సాయనపల్లి గ్రామపంచాయతీ వర్కర్ బొమ్మెర రామ్మూర్తి గ్రామపంచాయతీ ట్రాక్టర్ తో చెట్లకు నీళ్లు పడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు నీళ్ల ట్యాంకర్ బోల్తా పడి బొమ్మెర రామ్మూర్తి చనిపోయాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం రూ 10 లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ప్రభుత్వం రామ్మూర్తి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## గ్రామాల్లో పశు వైద్య శిబిరం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో మంగళవారం డివిల్డిఏ పశు గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని 23 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, 19 సాధారణ చికిత్సలు, 17 దూడలకు నట్టల నివారణ మందులు ఇచ్చారు. అనంతరం పలువురు రైతులకు మినరల్ మిక్చర్ పౌడర్ ను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ రాంప్రసాద్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ గంగాభవాని, గోపాలమిత్ర సూపర్వైజర్ రొంటి చెన్నయ్య, గోపాల్ మిత్ర బృందం తాటి వెంకటేశ్వరావు, బి మధు, కృష్ణమాచారి, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జారే ఆదినారాయణని సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు

చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పర్యటించారు. దీనిలో భాగంగా చంద్రుగొండ జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకి స్కిల్ డెవలప్మెంట్ ఎలా చదవాలి.. ఎలా ముందుకు సాగాలి.. ఎలా పైకి ఎదగాలి.. స్టూడెంట్స్ అంటే ఎలా ఉండాలి.. టీచర్స్ ని ఎలా గౌరవించాలి విద్యార్థులు భవిష్యత్తు బాగా మెరుగుపడాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ పార్వతి, అంకిరెడ్డి కృష్ణరెడ్డి, మాలోతు భొజ్యా నాయక్, ఉప్పతల ఏడుకొండలు, నల్లమోతు వెంకటరమణ, గోవిందు రెడ్డి, గుగులోత్ బాబు, తుమ్మలపల్లి సురేష్, చెవుల చంద్రరావు, పొన్నెబోయిన బిక్షమయ్య, కోదుమూరి దయాకర్, కృష్ణవేణి, సంక శంకర్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, రాముడు, కాశీ, ఇమ్రాన్, అన్వర్, ఇంజన్ అప్పారావు, సైదా, సురేష్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.



# నేతాజీ ధైర్యసాహసాల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేపడుదాం



**–టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్) – నేతాజీ ధైర్యసాహసాల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను చేపట్టాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పిలుపునిచ్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో యువతను ముందుండి నడిపించిన ఘనత ఆయన సొంతమన్నారు. ఆంగ్లేయుల గుండెల్లో దడ పుట్టించిన యోధుడు ,ఆయన స్ఫూర్తితో దేశం కోసం పాటుపడల్సిన అవసరం ఎంతైనా ఉందని నేతాజీ చేసిన ఉద్యమాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తూము చౌదరి, ఆళ్ల మురళి, ఐఎన్టియూసి నాయకులు డాక్టర్ శంకర్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు చీకటి కార్తీక్, పూనెం శ్రీనివాస్, పాల సత్యనారాయణ రెడ్డి, టీజేఎస్ శివ, దుంపల రాజేష్, వనమా రాము, బాల ప్రసాద్, సుందర్ లాల్ కోరి, సంపత్, రాము, కనకరాజు, గోరేబాబు, ఐఎన్టీయూసీ నాయకులు సోమిరెడ్డి ఎండి రజాక్, భాస్కర్, నాగిరెడ్డి, జెల్లి కిరణ్, భారత్, చిరంజీవి, ఎన్ఎస్ యూఐ మరేశ్, మధు, ప్రణయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్రం సాధ్యమని నమ్మిన సుభాష్ చంద్రబోస్.



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – అహింసా వాదంతోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని గాంధీజీ నమ్మితే సాయుధ పోరాటం ద్వారానే ఆంగ్లేయలను దేశం నుంచి తరిమికొట్టవచ్చు అని నమ్మి ఆచరణలో పెట్టిన మహానుభావుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ఆయన అడుగుజాడల్లో యువత నడవాలని పాల్వంచ సి ఓ ఈ ప్రధాన చార్యుడు డాక్టర్ కే వెంకటేశ్వర్లు అన్నారు. నేతాజీ జయంతిని పురస్కరించుకొని సి ఓ ఈ లో జయంతి వేడుక నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రధాన చార్యుడు మాట్లాడుతూ నేతాజీ రెండుసార్లు జాతీయ కాంగ్రెస్ కు అధ్యక్షుడిగా ఎన్నికై గాంధీ సిద్ధాంతపరమైన విభేదాల వలన ఆ పదవికి రాజీ రాజీనామా చేశాడన్నారు .అహింసా వాదం మాత్రమే స్వాతంత్రం సాధనకు సరిపోదని పోరుబాట కూడా ముఖ్యమని తెలిపినాడన్నారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాజకీయ పార్టీని స్థాపించి ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించబడ్డాడు. రెండవ ప్రపంచ యుద్ధం మొదలైన తరుణంలో ఆంగ్లేయులను దెబ్బతీయడానికి ఇది సువర్ణ అవకాశం గా భావించిన బోసు ఓ కూటమును ఏర్పాటు చేసి రష్యా జర్మనీ జపాన్ దేశాల్లో పర్యటించాడు జపాన్ సహాయంతో యుద్ధ ఖైదీలు రబ్బర్ తోట కూలీలు ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేసి జపాన్ ప్రభుత్వం అందించిన సైనిక ఆర్థిక దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని సింగపూర్లో ఏర్పాటు చేశారన్నారు. ఇప్పటికీ బోసు మరణం వివాహస్పదమైందని 1945 ఆగస్టు 18లో తైవాన్ లో జరిగిన విమాన ప్రమాదంలో బోసు మరణించాడని ప్రకటించినప్పటికీ అతను ప్రమాదం నుంచి బయటపడి అజ్ఞాతంలోకి వెళ్లాడని పలువురు నమ్ముతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కరుణాకర్ ,ఉదయ్ కే శ్రీనివాస్ ,కళాశాల కెప్టెన్ సాత్విక్, వైస్ కెప్టెన్ సంకేత్ స్కూల్ కౌన్సిల్ లీడర్స్, బోధన ,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

### మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గా దండబత్తుల నరేష్



అశ్వారావుపేట, సూర్య (మేజర్ న్యూస్)– అశ్వారావుపేట నియోజకవర్గం శాసన సభ్యులు జారే ఆదినారాయణ ఆదేశాలు మేరకు అశ్వారావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గా దండబత్తుల నరేష్ నీ నియమిస్తూ ధ్రువీకరణ పత్రాన్ని అశ్వారావుపేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోరంపల్లి చెన్నారావు అందించారు. నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోరంపల్లి చెన్నారావు మాట్లాడుతూ అశ్వారావుపేట మండలం లో ఉన్నటువంటి యువత అందరిని కలుపుకొని కాంగ్రెస్ పార్టీ సిధాంతాలను పాటిస్తూ యువత నీ మేలుకోలిపే విధంగా పార్టీ నీ ఇంకా బలోపేతం చెయ్యాలని రానున్న రోజుల్లో యువత ప్రతి ఒక్క రంగంలో ముందు ఉండాలని తెలిపారు.

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జి.యం



ఇల్లందు, సూర్య(మేజర్ న్యూస్)–స్థానిక 24 ఏరియాలోని రన్స్, గోల్డ్ స్టేడియంలో గణతంత్ర దినోత్సవాలను జరుపుకోబోతున్న సందర్భంగా మంగళ వారం ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ ఆ రోజు నిర్వహించే కార్యక్రమాలు జాతీయ జెండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బందిచే గౌరవ డాక్టరేట్ వందనం, ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, సాంస్కృతిక కార్యకలాపాలకు వచ్చే ఇల్లందు ఏరియా ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు, వివిధ స్కూల్ నుండి వచ్చే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులను కల్పించాలని సంభందించిన అధికారులకు ఆదేశాలు జరిచేసారు.ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్)జి.వి.మోహన్ రావు, ఏరియా సివిల్ అధికారి రవి కుమార్, సెక్యూరిటీ అంజిరెడ్డి, సివిల్ అధికారి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట యస్ ఐ గా బాధ్యతలు స్వీకరించిన బి సాయి కిషోర్ రెడ్డి..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – దమ్మపేట యస్ ఐ గా బి సాయి కిషోర్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరికచారు. దమ్మపేట లో యస్ ఐ గా పనిచేసిన రవికుమార్ బదిలీపై కొత్తగూడెం వెళ్లగా ముల్కలపల్లి లో విధులు నిర్వహిస్తున్న సాయి కిషోర్ రెడ్డి బదిలీపై దమ్మపేట కు వచ్చారు.



## పంచాయతీ కార్మికుడు కుటుంబానికి రూ 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

**– సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – గుండాల మండలం సాయినపల్లి గ్రామపంచాయతీలో ట్రాక్టర్ ప్రమాదంలో పంచాయతీ పనులు నిర్వహిస్తూ మరణించిన డ్రైవర్ రామ్మూర్తి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి నిమ్మల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడమే కాక రూ 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కుటుంబంలో అర్హత కలిగి వారిని ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. కార్మికుల పక్షాన సిపిఎం పార్టీ అండగా ఉంటుందని, కార్మిక కుటుంబానికి న్యాయం జరగని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు .

## ఇంటర్ సొసైటీ స్పోర్ట్స్ లీగ్ గేమ్స్ లో ప్రతిభ చాటిన గిరిజన పాఠశాల విద్యార్థిని

**– ఖో ఖో లో సిల్వర్ మెడల్ సాధించిన జ్యోతి**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) –ఇంటర్ సొసైటీ స్పోర్ట్స్ లీగ్ గేమ్స్ 2023-2 లో ఏజిహెచ్ఎస్ ఎలిచిరెడ్డిపల్లి విద్యార్థిని ప్రతిభ చాటింది. సామర్లకోట గ్రామానికి చెందిన విద్యార్థిని తాటి జ్యోతి ఏజీహెచ్ఎస్ పాఠశాల ఐలాపురం లో 10వ తరగతి చదువుతూ కో-కో విన్నర్ గా నిలిచి సిల్వర్ మెడల్ గెలుచుకుంది. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. సామ్రాజ్యం, డిప్యూటీ వార్డెన్ బాయమ్మ, ఉపాధ్యాయులు బి. పద్మ, టి .రామచంద్రరావు, పి. బాబురావు, కే.హాము, బి. శివ, ఏ సామ్య, తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో ముగ్గురు గంజాయి స్మగ్లర్లు

**–వివరాలు వెల్లడించిన పాల్వంచ సీఐ వినయ్ కుమార్**

బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) – అక్రమంగా రవాణా చేస్తున్న 22 కిలోల గంజాయిని బూర్గంపహాడ్ పోలీసులు పట్టుకున్న సంఘటన మంగళవారం జరిగింది. దీనికి సంబంధించి పోలీసు స్టేషన్లో పాల్వంచ సీఐ వినయ్ కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చత్తీస్ గఢ్ రాష్ట్రం కుంట వద్ద 22 కిలోల గంజాయిని కొనుగోలు చేసి బ్యాగుల్లో స్కూటీపై రవాణా చేస్తుండగా సోమవారం సాయంత్రం ఎస్సై రాజ్ కుమార్ అందిన సమాచారం మేరకు సారపాక వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా అనుమానం వచ్చి వారిని ఆపగా పరారయ్యేందుకు ప్రయత్నించగా వారిని పట్టుకున్నారు. అయితే పట్టుబడిన వారిని విచారించగా బూర్గంపహాడ్ మండల కేంద్రానికి చెందిన గిరిబోయిన విష్ణువర్ధన్ తో పాటు బూర్గంపహాడ్, సారపాకకు చెందిన మరో ఇద్దరు మైనర్లుగా నిర్ధారించి వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వారి వద్ద ఉన్న 22 కిలోల గంజాయి ప్యాకెట్లను పోలీస్ స్టేషన్ కు తరలించామన్నారు. ఆ ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసునమోదు చేసినట్లు సీఐ వినయ్ కుమార్ వివరాలు వెల్లడించారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.5లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.



# ఆంగ్లేయులపై దూసుకు వెళ్లిన బుల్లెట్ "నేతాజీ"

- నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు.
- నేతాజీ చిత్రపటానికి నివాళులర్పించిన సంఘం సభ్యులు, వైద్యులు.
-పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పాలు, పండ్లు, రొట్టెల పంపిణీ.





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – ఆంగ్లేయులపై దూసుకు వెళ్లిన బుల్లెట్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ప్రముఖ వైద్యులు డాక్టర్ సోమరాజు దొర, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు అన్నారు. మంగళవారం నేతాజీ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.జె.కె.అహ్మద్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నేతాజీ 128వ జయంతిని పురస్కరించుకొని పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో నేతాజీ చిత్రపటానికి వైద్యులు, సంఘం సభ్యులు, నాయకులు ఘనంగా నివాళులర్పించి కేక్ కటింగ్ చేశారు. అనంతరం రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను పంపిణీ చేసి పరామర్శించారు. ఈ సందర్భంగా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ సోమరాజు దొర మాట్లాడుతూ చరిత్రలో జయంతి తప్ప, వర్ధంతి లేని మహోనీయుడు, గొప్ప స్వాతంత్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. సాయుధ పోరాటం ద్వారానే ఆంగ్లేయులను దేశం నుండి తరిమికొట్టొచ్చని నమ్మిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ ..స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రధాన భూమిక పోషించారని వ్యాఖ్యానించారు. నేతాజీ ధైర్యసాహసాలు, వీర పరాక్రమాన్ని, దేశభక్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోరాటం, త్యాగం మరవలేనిదన్నారు. నేతాజీ జీవితంపై యువత అధ్యాయనం చేయాలని రంగారావు కోరారు. చరిత్ర తెలిసిన యువతే దృఢమైన సమాజాన్ని నిర్మించగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ ఎచ్ డాక్టర్ సుకృత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామకృష్ణ, డాక్టర్ నామ బుచ్చయ్య, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సయ్యద్ రషీద్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు యం.డి. మంజూర్, పాత్రికేయులు యం.డి. రజాక్, శనగ రామచందర్, రామ్ కిషోర్, ఆర్కే యువసేన అధ్యక్షులు కొచ్చర్ల రామకృష్ణ (ఆర్కే), న్యూ లైఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ సాలి భాస్కర్, నేతాజీ యువజన సంఘం జాయింట్ సెక్రెటరీ సయ్యద్ అక్బర్, జారే బిక్షం, జె. స్టాలిన్, పి.ప్రసాద్, ఓం ప్రకాష్, బొల్లం భాస్కర్, ఓలపల్లి రాంబాబు, కొమ్మరాజు విజయ్, సంతోష్, తాజుద్దీన్, రవి గౌడ్, ముగిది శ్రీరామ్, ఎండి సద్దాం, ఎజాజ్, ఉబ్బెన శ్రీను, ఎండి అబ్దుల్ రవూఫ్, రామినాయుడు, పెద్ది బాబు, ఫారుక్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపి ప్రభుత్వం




**– ఈ నెల 26న జరిగే మోటార్ సైకిల్ ర్యాలీని జయప్రదం చేయండి**

**– –సంయుక్త కిసాన్ మోర్చా**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 26వ తేదీన జిల్లా కేంద్రంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నామని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్లు రేపాకుల శ్రీనివాస్, బానోత్ ఊక్ల, కందగట్ల సురేందర్, ముద్ద బిక్షంలు తెలిపారు. మంగళవారం బానోత్ ఊక్ల అద్యక్షతన మంచికంటి భవన్‌లో జరిగిన ఎస్ కేఎం జిల్లా కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ రైతులకు స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి యాభై శాతం కలిపి మద్దతు ధరలు చట్టం చేయాలన్నారు. పేద మద్యతరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. 60ఏళ్ళు పైబడిన వారికి పెన్షన్ ఇవ్వాలి, కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా ను మంత్రి వర్గం నుండి తొలగించాలి, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని,ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను అందించాలని, 2006 అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న కొత్తగూడెం విద్యానగర్ బైపాస్ రోడ్డు నుంచి లక్ష్మీదేవిపల్లి వ్యవసాయ మార్కెట్ వరకు మోటార్ సైకిళ్ళతో ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కేఎం జిల్లా నాయకులు ఎస్‌కే.ఉమర్, కల్లూరి కిషోర్, బుర్ర వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# రోడ్లపై పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటే కఠిన చర్యలు-డిఎస్పీ రెహమాన్




కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు,యువత ఎవరైనా సరే సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగే విధంగా రోడ్లపై పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని బడతాయని కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వాహనదారులకు ఇబ్బందులు కలిగించే విధంగా రోడ్లకు అడ్డంగా, డివైడర్లపై పుట్టినరోజులు, యూత్ ల పేరుతొ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ ఈ చర్యలు చేపడుతుందని వెల్లడించారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడుతాయని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. మంగళవారం పాల్వంచ పట్టణంలో నిర్వహించిన లయన్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో ఆయన పాల్గొన్నారు. క్రీడాకారులను ఉత్సాహపరుస్తు బ్యాటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. ఈకార్యక్రమములో పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, లక్ష్మిదేవి ఓబీసీ మండల అధ్యక్షులు వీరబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర్రావు, విజయ్, ఉపేందర్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు సత్తార్, బొల్లం ఉదయ్ కుమార్, రాంబాబు, షఫీ, టోర్నమెంటు నిర్వాహకులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఐసిడిఎస్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె




కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - ఐసిడిఎస్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మెను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జే.రమేష్ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి జి.పద్మ పిలుపునిచ్చారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షురాలు ఈ ఈసం వెంకటమ్మ అధ్యక్షతన సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జి పద్మ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఐసిడిఎస్ ని ప్రైవేటీకరణ చేయడం ద్వారా పేదలకు పోషకాహారాన్ని దూరం చేస్తుందని విమర్శించారు ఐసిడిఎస్ కు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో విధించిన కోత కారణంగా అంగన్వాడీ కేంద్రాలకు రావలసిన నాణ్యమైన పోషకాహారం రావడం లేదని సిఐటియు పేర్కొన్నది ఐసిడిఎస్ సమస్త గతం చేసి ఐసిడిఎస్‌లో పనిచేస్తున్న టీచర్లు హెల్పర్లు మినీ టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కనీసవేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం దేశవ్యాప్తంగా ఐసిడిఎస్ లో గ్రాట్యూటీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర బిజెపి ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఉపయోగపడే ఐసిడిఎస్ కు బడ్జెట్లు కోత పెట్టి కార్పొరేట్లకు రాయితీలు ఇస్తుందని విమర్శించారు కార్మిక ప్రజావచనాలు తీర్చడం కోసం మతాన్ని రాజకీయాలకు వాడుకున్న ప్రజల మధ్య వైశ్యామ్యాలను రెచ్చగొడుతుందని విమర్శించారు దేశవ్యాప్తంగా స్కీమ్ వర్కర్లకు కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు పరం చేయకూడాదని దేశవ్యాప్తంగా సంఘటిత ఉద్యమాలను నిర్మించే క్రమంలో ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని అందుకు పార్లమెంటులో గిట్టుబాటు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ చట్టం ద్వారా 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు దేశవ్యాప్తంగా మహిళలు దళితులు ఆదివాసీలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం కార్మిక వర్గం పోరాడాలి బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మెలో అన్ని మండల కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు హెల్పర్‌లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.విజయశీల వీరభద్రమ్మ, జిల్లా ఆఫీస్ బెరర్స్, పద్మ, హేమలత, అనసూయ, కృష్ణవేణి, కళావతి, సారమ్మ, శైలజ, నిర్మల, రాజేశ్వరి, లీల, తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్‌లో అకౌంట్ దారులకి రూ.కోటి ప్రమాధ భీమా



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - యూనియన్ బ్యాంక్ లో సాలరీ అకౌంట్ ఉన్న ప్రతీ ఒక్క సింగరేణి ఉద్యోగికి ఎటువంటి (రూపాయి) ప్రీమియం లేకుండా కోటి రూపాయల ప్రమాధ భీమా 01.02.2024 నుండి చెల్లించ బడుతుందని సింగరేణి జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి బసవయ్యకి యూనియన్ బ్యాంక్ అధికారులు తెలిపారు. మంగళవారం సింగరేణి ప్రధాన కార్యాలయములో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులతో జరిగిన సమావేశంలో ప్రమాధ భీమాకి సంబంధించిన అంశాలను చర్చించారు. ఈ సంధర్భముగా జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి మాట్లాడుతూ సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం, ఐఆర్ఎస్ ప్రత్యేక చొరవతో సింగరేణి యజమాన్య కార్పొరేట్ పరిధిలోని సంక్షేమ విభాగఅధికారులతో సింగరేణి ఉద్యోగుల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు చేసుకున్న ఒప్పంధం ద్వారా యూనియన్ సూపర్ సాలరీ అకౌంట్ (యుఎస్ఎస్ఎ) కలిగిన/తీసుకునే సింగరేణి ఉద్యోగులకు అంధించే లాభాలు/సాధుపాయలు అయిన ప్రమాధభీమ మొత్తాన్ని జీతం లిమిట్ తో సంబంధం లేకుండా 40.00 లక్షల నుండి కోటి రూపాయలకు యూనియన్ బ్యాంక్ యజమాన్యం పెంచటం జరిగినది. ప్రధానముగా సింగరేణి ఉద్యోగులు ఏదయినా అనుకోని సంఘటనలతో ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఎటువంటి రుసుములు చెల్లించకుండానే కోటి రూపాయల ప్రమాధ భీమా వర్తిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమములో జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.బసవయ్య, ఏజిఎం (పర్సనల్) కే.శ్రీనివాసరావు, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, యూనియన్ బ్యాంక్ ఖమ్మం రీజనల్ హెడ్ ఏ.హనుమంత్ రెడ్డి, చీఫ్ బ్రాంచ్ మేనేజర్లు జి.కిషన్, ఆసిస్టంట్ మేనేజర్, నాగేందేర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# మరింత పకడ్బందీగా సింగరేణి మెడికల్ బోర్డు ప్రక్రియ

- మోసగాళ్ల ఆటకట్టించేందుకు రంగంలోకి అవినీతి నిరోధక శాఖ
- అక్రమాలు చేసే ఉద్యోగులను డిస్మిస్ చేస్తామని సీఎండీ హెచ్చరిక
- మోసగాళ్లపై క్రిమినల్ కేసులకు వెనకాడబోమని స్పష్టీకరణ
- ఏసీబీ ఉన్నతాధికారులతో సీఎండీ ఎన్.బలరామ్ సమీక్ష



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - అనారోగ్యంతో బాధపడుతున్న సింగరేణి కార్మికులను వైద్య పరంగా పరీక్షించి ఇన్వాలిడేషన్ చేసే మెడికల్ బోర్డు ప్రక్రియను మరింత కట్టుదిట్టంగా, మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ కీలక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కార్మికులను మాయమాటలతో మోసగిస్తున్న వారి ఆటకట్టించేందుకు అవినీతి నిరోధక శాఖ సహకారం తీసుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇటీవలనే ఏసీబీ డీజీపీ సి.వి.ఆనంద్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. మెడికల్ బోర్డుపై ఏసీబీ కూడా ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ఏసీబీ డీజీపీ ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డీఎస్పీ రమేష్ నేతృత్వంలో అధికారుల బృందం సీఎండీ ఎన్.బలరామ్ ను కొత్తగూడెంలో కలిసింది. ఈ సందర్భంగా మెడికల్ బోర్డు ప్రక్రియపై ఏసీబీ అధికారులు, సింగరేణి అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. మెడికల్ బోర్డు విషయంలో పైరవీలు చేయిస్తామని డబ్బు తీసుకున్న కొందరు ఉద్యోగులను ఇప్పటికే డిస్మిస్ చేసిన విషయాన్ని ఏసీబీ అధికారులకు వివరించారు. అలాగే ఇతరులు ఎవరైనా సరే కార్మికుల నుంచి డబ్బు వసూలు చేసినట్లు తమ దృష్టికి వస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. సంస్థ విజిలెన్స్ విభాగం కూడా మెడికల్ బోర్డుపై నిఘా పెడుతోందని చెప్పారు. అయితే మరింత పటిష్టమైన నిఘా ఉండాలన్న ఉద్దేశంతో ఏసీబీ సహకారాన్ని కోరుతున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏసీబీ ఉన్నతాధికారులు మాట్లాడుతూ.. సంస్థలో అనుమానాస్పదంగా ఉన్న ఉద్యోగుల కదలికలపై ఇకపై ప్రత్యేక నిఘా పెడతామని తెలిపారు. కార్మికులను అన్ ఫిట్ చేయిస్తామని ఎవరైనా డబ్బులు అడిగితే అలాంటి వారి సమాచారాన్ని ఏసీబీ దృష్టికి తీసుకురావాలని కోరారు. పారదర్శకంగా సింగరేణి మెడికల్ బోర్డు ప్రక్రియ జరగాలనే యాజమాన్యం ఆలోచనను సాకారం చేసేందుకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

# గణతంత్ర్య వేడుకలలో ప్రదర్శించే సాంస్కృతిక ప్రదర్శనల ఎంపిక

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో ఈ నెల 26 నిర్వహించే 75 వ గణతంత్ర్య దినోత్సవ సెంట్రల్ ఫంక్షన్ వేడుకలలో ప్రదర్శించే సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించే విధంగా ఉండేలా ఎంపిక చేసేందుకు మంగళవారము కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్క్ నందు ఎంపికలను నిర్వహించారు. ఈ ఎంపికలకు కొత్తగూడెం పట్టణంలోని గల వివిధ పాఠశాలల, కళాశాలల నుండి వచ్చిన విద్యార్ధులు ఎంతో ఉత్సాహంగా సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ ఎంపిక కార్యక్రమంలో డివై.పిఎంలు కే.శివకుమార్, జికే.కిరణ్‌కుమార్, స్కౌంట్స్ గైడ్స్, వివిధ పాఠశాలల, కళాశాలల నుండి వచ్చిన విద్యార్ధులు పాల్గొన్నారు.



